పదో రోజు కళాకారుల ఆటాపాటతో నిరసన

నవతెలంగాణ-హత్నూర


మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామ శివారు భూమిలో సురభి ల్యాబో రెటరిస్ కాలుష్య పరిశ్రమ నిర్మాణం ఆపాలని.. పదిరోజులుగా పరిశ్రమ ఎదుట ప్రజలు నిరసన చేస్తున్నారు. అందులో భాగంగా పదోరోజైన ఆదివారం కళాకారులతో ధూమ్ ధామ్ నిర్వహించి.. నిరసన తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి కాంగ్రెస్, బిజెపి ప్రజా ప్రతినిధులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకులు సింగేపల్లి గోపి, వాల్దాస్ మల్లేష్ గౌడ్, మండల అధ్యక్షులు నాగప్రపు గౌడ్ ఇతర నాయకులు మాట్లాడుతూ.. ఆయా గ్రామాల రైతులకు వ్యతిరేకంగా నిర్మాణం



చేస్తున్న సురభి ల్యాబొరేటరిస్ పరిశ్రమ యాజమాన్యం నిర్మాణ పనులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో పంటలు పండించుకోలేని దుస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమ నిర్మాణం ఆపే వరకు రైతులకు, వివిధ గ్రామాల ప్రజలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భారత జాగతి జిల్లా అధ్యక్షులు దండు ప్రవీణ్ రావ్, జిల్లా నాయకులు, మాజీ జెడ్పీటీసీ పల్లె జయశ్రీ, మాజీ జెడ్పిటిసి శశికళ వాసుదేవరావు, దేవేందర్‌రావు గ్రామ సర్పంచ్ స్వరూప, ఉప సర్పంచ్ సురేష్ గౌడ్, ఎల్లమ్మ గూడ మాజీ సర్పంచ్ రవీందర్, నాయినేని చంద్రశేఖర రావు, గ్రామ పెద్దలు హనుమంతరావు, జగదీశ్వర్ రావు, వెంకట్రావు, కిష్టారావు సంజీవరావు, ప్రవీణ్ రావు, బీజేపీ కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

1

నవతెలంగాణ



మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం 17 ఏప్రిల్ 2023

వాలీబాల్ కిట్స్ అందజేసిన జుబేర్ పాషా

నవతెలంగాణ ములుగు



ములుగు మండలంలో 25 గ్రామపంచాయతీ క్రీడాకారులకు రాష్ట్ర మైనార్టీ సంఘం యువత విభాగం అధ్యక్షులు జుబేర్ పాష ఆర్థిక సాయంతో యువతకు వాలీబాల్ కిట్లను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రతాపరెడ్డి అంజిరెడ్డి హాజరయ్యారు. యువత చెడు వ్యాసనాలు, చెడు మార్గాల వైపు పోకుండా మంచి మార్గంలో నడవాలనియువత ఆటల్లో రాణించాలని రానున్న రోజుల్లో జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించి మండలానికి గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని యువతకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామస్తుల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమానికి విరామం

- ఆగిన సబ్సిడీ రుణాల ప్రక్రియ • బీసీ ఫెడరేషన్ కింద అంతే
- 52 శాతం జనాభా కల్గిన బీసీ యువతకు స్వయం ఉపాధి కరువు
- 2017-18 నుంచి మూలుగుతున్న దరఖాస్తులు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లాలో బీసీ కార్పొరేషన్, బీసీ ఫెడరేషన్ అర్హులైన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలను సబ్సిడీ కింద అందజేయాలి. వ్యక్తిగత యూనిట్లు రూ.50 వేల విలువ కల్గినవి, రూ.2 లక్షల విలువ కల్గిన వాటికి ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది. రాష్ట్రం నుంచి బీసీ కార్పొరేషన్‌కు బడ్జెట్ రాకపోవడంతో మూడు జిల్లాల్లోనూ సబ్సిడీ రుణాల మంజూరీ ముందుకు సాగట్లేదు. బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలిస్తారు. అదే విధంగా ఎంబీసీలకు బీసీ ఫెడరేషన్ ద్వారా వ్యక్తిగత, ఉమ్మడి యూనిట్లను కూడా సబ్సిడీ కింద ఇవ్వాల్సి ఉంటుంది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో మంజూరైన తర్వాత సబ్సిడీ రుణాల ప్రక్రియ ఆగిపోయింది. ఐదేళ్లుగా బీసీ నిరుద్యోగ యువత సబ్సిడీ రుణాల కోసం ఎదురు చూస్తుంది. దళిత బంధు ఇస్తున్న ప్రభుత్వం గిరిజన బంధు కూడా అమలు చేస్తామని ప్రకటించింది. దీంతో బీసీల్లోనూ ఆశలు రేకెత్తి తమకు కూడా బీసీ బంధు ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. బీసీ బంధు వస్తుందో లేదో కానీ..! సబ్సిడీ రుణాల ప్రక్రియ మాత్రం ముందుకు సాగట్లేదని పలువురు బీసీ సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.

ముందుకు సాగని లక్ష్యం

బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రతి ఆర్థిక సంవత్సరం రుణ లక్ష్యాలను నిర్దేశిస్తున్నారు. రికార్డుల్లో తప్ప ఆచరణలో ముందుకు సాగట్లేదు. సంగారెడ్డి జిల్లాలో 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల్ని స్వీకరించారు. బీసీ కార్పొరేషన్ అధికారులు ఇంటర్వ్యూలు కూడా నిర్వహించారు. లబ్దిదారుల్ని ఎంపిక చేశారు. బీసీ కార్పొరేషన్ కింద మూడు క్యాటగిరిలుగా దరఖాస్తులు స్వీకరించి అర్హులైన 10,096 మంది లబ్దిదారుల్ని గుర్తించారు. వీరికి రూ.217.59 కోట్ల సబ్సిడీ రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించారు. మొదటి క్యాటగిరిలో 100 శాతం కింద రూ.50 వేల ఒక లక్ష వరకు రుణాల కోసం 900 మందిని ఎంపిక చేశారు. ఇందులో 766 మంది లబ్దిదారులకు రూ.3.83 కోట్లు మంజూరు చేశారు. రెండో క్యాటగిరిలో 80 శాతం సబ్సిడీ కింద 4321 మంది లబ్దిదారులకు రూ.2 లక్షల లోపు రుణాలివ్వాలని, ఇందు కోసం రూ.59.37 కోట్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు. మూడో క్యాటగిరి కింద రూ.2 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు యూనిట్లకు 60 శాతం సబ్సిడీ ఇవ్వాలని



నిర్ణయించి ఇందు కోసం 4875 మంది లబ్దిదారులకు రూ.151.25 కోట్లు కేటాయించారు. వరుసగా వచ్చిన ఎన్నికల ప్రక్రియ వల్ల రుణాల పంపిణీ ఆగిపోయింది. అదే విధంగా బీసీ ఫెడరేషన్ కింద కూడా 2017-18 సంవత్సరంలో 5949 సొసైటీల నుంచి దరఖాస్తులు వచ్చాయి. సొసైటీలకు సబ్సిడీ కింద రుణాలిచ్చేందుకు రూ.112.79 కోట్ల నిధులు అవసరమని అంచనా వేశారు. వాటర్‌మెన్ ఫెడరేషన్ ద్వారా 1213 దరఖాస్తులు, నాయీబ్రాహ్మణ సొసైటీల ద్వారా 1186, వడ్డె సొసైటీల నుంచి 243, నగర(ఉప్పర) ఫెడరేషన్ ద్వారా 221, కృష్ణబలిజ, పూసల ఫెడరేషన్ ద్వారా 59, వాల్మీకి, బోయ ఫెడరేషన్ ద్వారా 35, భట్రాజు ఫెడరేషన్ ద్వారా 9, కుమ్మరి, శాలివాహన ఫెడరేషన్ ద్వారా 1179, మేదరి ఫెడరేషన్ ద్వారా 61, గీత కార్మిక ఫెడరేషన్ ద్వారా 1124 దరఖాస్తుల్ని అధికారులు స్వీకరించారు. ఒక్కో సొసైటీలో 15 మంది వరకు సభ్యులంటే సుమారు పది వేల మంది వృత్తిదారులు రుణాల కోసం ఎదురు చూస్తున్నారు. మెదక్ జిల్లాలోనూ 2017-18లో 11 ఫెడరేషన్ల ద్వారా ఎంబీసీలు 850 దరఖాస్తులు వచ్చాయి. రూ.50 వేల యూనిట్ విలువతో చిన్న చిన్న కుటీర పరిశ్రమలు నెలకొల్పుకేనేందుకు రుణాల కోసం దరఖాస్తులు స్వీకరించిన అధికారులు అందు కోసం రూ.4.25 కోట్లను మంజూరు చేశారు. సంచార జాతుల కోసం 3 యూనిట్లు, కుల వృత్తుల కింద 9 మందికి రుణాలు మంజూరు చేశారు. సిద్దిపేట జిల్లాలోనూ ఇదే ఆర్థిక సంవత్సరంలో 2500 దరఖాస్తులొచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కార్పొరేషన్, బీసీ ఫెడరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలివ్వడం ఆగిపోయింది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో స్వీకరించిన దరఖాస్తులకు రుణాలు మంజూరు చేసి నిధులివ్వలేదు. ఆ తర్వాత ఆర్థిక సంవత్సరం నుంచి 2022-23 వరకు ఐదేళ్లుగా సబ్సిడీ రుణాల ప్రక్రియ ముందుకు సాగట్లేదు. గతంలో మంజూరైన రుణాలకే నిధుల్లేకపోవడంతో కొత్త రుణాల కోసం అధికారులు దరఖాస్తుల్ని స్వీకరించడంలేదు. రుణాల కోసం దరఖాస్తులు చేసేకేనేందుకు ఆన్‌లైన్ పనిచేయని పరిస్థితి ఉంది.

> స్వయం ఉపాధి కోసం ఇచ్చే సబ్సిడీ రుణాల ప్రక్రియ ఆగిపోయింది. నాలుగేళ్లుగా బీసీ సంక్షేమానికి విరామం పలికారనే చెప్పాలి. బీసీ కార్పొరేషన్, బీసీ ఫెడరేషన్ ద్వారా స్వయం ఉపాధి కోసం నిరుద్యోగ యువతకు ఇచ్చే సబ్సిడీ రుణాల మంజూరు ఆగిపోయింది. గతంలో ఇచ్చిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉండిపోయాయి. ప్రభుత్వం నుంచి బడ్జెట్ రాగానే రుణాల ప్రక్రియను మొదలు పెడతామని అధికారులు చెబుతున్నారు. వెంటనే బీసీ కార్పొరేషన్‌కు నిధులిచ్చి సబ్సిడీ రుణాలివ్వాలని బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వం నిధులివ్వగానే రుణాలిస్తాం

ప్రభుత్వం నిధులిచ్చిన వెంటనే రుణాల ప్రక్రియ మొదలవుతుంది. గతంలో వచ్చిన దరఖాస్తుల్ని పరిశీలించి అర్హుల్ని ఎంపిక చేశాం. నిధులున్న మేరకు రుణాలిచ్చాం. మిగతా వాటికి నిధులు రావాలి. నిధులు రాగానే సబ్సిడీ రుణాలిస్తాం.

- జగదీశ్, బీసీ సంక్షేమాధికారి సంగారెడ్డి

సబ్సిడీ రుణాలివ్వాలి



బీసీ నిరుద్యోగ యువతతో పాటు వివిద కుల వృత్తుల వారికి సబ్సిడీ రుణాలివ్వాలి. 2017-18 తర్వాత సబ్సిడీ రుణాలివ్వడం ఆగిపోయింది. వృత్తులు చేసుకునే వారికి సబ్సిడీ రుణాలిస్తే ఆర్థికంగా వెసులుబాటు కల్గుద్ది. కల్లుగీత, చేనేత, వడ్డెర, నాయీబ్రాహ్మణ, ఉప్పర, శాలివాహన, కుమ్మర వంటి వృత్తులకు రుణ సదుపాయం కల్పించాలి. అదే విధంగా అన్ని బీసీ కులాలకు చెందిన యువతకు స్వయం ఉపాధి కోసం రుణాలివ్వాలి.

- రమేష్‌గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి

అదుపుతప్పిన కారు బోల్తా



నవతెలంగాణ- కొల్చారం

అతివేగంతో వెళ్తున్న కారు అదుపుతప్పి బోల్తా పడి పలువురికి స్వల్ప గాయాలైన సంఘటన కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి శివారులోని హనుమాన్ బండాల్లో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... నర్సాపూర్ నుంచి మెదక్ వైపు వెళ్తున్న కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఇందులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నిండిన కేసీఆర్ చెక్ డ్యాం

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం గుండా ప్రవహిస్తున్న పెద్ద వాగుపై నిర్మించిన మరో చెక్ డ్యాం(కేసీఆర్) శుక్రవారం రాత్రి నిండిపోయింది. ఇప్పటికే వాగుపై నిర్మించిన రెండు చెక్ డ్యాం లు పూర్తిగా నిండి ప్రవహిస్తోంది. అక్కెనపల్లి, నంగునూరు శివారులో మొట్టమొదటిగా కేసీఆర్ హాయంలో నిర్మించిన చెక్ డ్యాం లో రంగనాయక్ సాగర్ నీరు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.వాగులోకి మరింత నీటిని వదలాలని రైతులు పలు మార్లు విజ్ఞప్తి చేశారు. ఎట్టకేలకు మూడో చెక్ డ్యామ్ నిండటంతో నాలుగో చెక్ డ్యామ్ నింపాలని రైతులు కోరారు.

చెరువులో పడి మహిళ మృతి

నవ తెలంగాణ- దౌల్తాబాద్



చెరువులో పడి మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో ఆదివారం చోటి చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ జిల్లా రామయంపేట మండల పరిధిలోని రాయలపూర్ గ్రామానికి చెందిన చాకలి లక్ష్మి(40) దొమ్మాట గ్రామ సమీపంలో ఉన్న బొమ్మ చెరువులో పడి మృతి చెందింది. భర్త చాకలి లింగం ఫిర్యాదు మేరకు దౌల్తాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. శవ పంచనామా నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించామన్నారు.

సీజ్ చేసిన ఇసుక లారీ మాయం

మాయమైన ఇసుక లారీ ప్రత్యక్షమైన వైనం

నవతెలంగాణ-రామాయంపేట

రెవెన్యూ మైనింగ్ అధికారులు సంయుక్తంగా దాడి చేసి సీజ్ చేసిన ఒక ఇసుక లారీ ఆదివారం మాయమైంది. అప్రమత్తమైన రెవెన్యూ, అధికారులు మండల పరిధిలోని అక్కన్నపేట గ్రామం వద్ద తిరిగి ఆ లారీని సీజ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిలువ చేసి ఇసుక వ్యాపారం చేస్తున్న దుకాణాలపై శనివారం రెవెన్యూ, మైనింగ్ అధికారులు దాడులు చేసి 17 లారీల ఇసుకను సీజ్ చేసిన విషయం విదితమే. ఇందులో 16 లారీల ఇసుక డంపుగా ఉండగా, ఒక లారీ ఇసుక మాత్రం లోడుతో పాటు ఉంది. ఆదివారం సీజ్ చేసిన ఇసుక లారీ, సీజ్ చేసిన ప్రాంతం నుంచి మాయమైంది. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు అప్రమత్తమై సిబ్బందితో విచారణ చేయించి, మండల పరిధిలోని అక్కన్నపేట వద్ద లారీని పట్టుకున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ స్వప్న తెలిపారు. తిరిగి ఆ లారీని మాయమైన ప్రాంతానికి తరలిస్తామని ఆమె వివరించారు.

లారీలోని ఇసుకను సీజ్ చేశారు.. లారీని మరిచారు

ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇసుక లారీని శనివారం గుర్తించిన రెవెన్యూ, మైనింగ్ అధికారులు అందులోని ఇసుకను సీజ్ చేస్తున్నట్టు విలేకరులకు తెలిపారు. లారీలోని ఇసుకతో పాటు లారీని కూడా సీజ్ చేసి, సరైన పత్రాలు చూపిస్తే తిరిగి విడుదల చేయాల్సి ఉంటుంది. రెవెన్యూ అధికారులు అలా చేయకుండా కేవలం ఇసుకను మాత్రమే సీజ్ చేశారు. లారీలోని ఇసుకను సీజ్ చేసి, లారీని సీజ్ చేయకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రెవెన్యూ అధికారులు ఇసుక వ్యాపారులకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

సీఎం కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం

- ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు
- ఇఫ్తార్ విందులో పాల్గొన్న కర్ణాటక చెందిన కేంద్ర మాజీ మంత్రి ఇబ్రహీం

నవ తెలంగాణ - సిద్దిపేట

బతుకమ్మ పండుగకు హిందువులకు, క్రిస్టమస్ పండుగకు క్రైస్తవులకు, రంజాన్ పండుగ సమయంలో ముస్లింలకు ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ, దేశంలోనే సీఎం కేసీఆర్ చేపడుతున్న పథకాలు మార్గదర్శకంగా, ఆయన పాలన ఆదర్శంగా నిలిచాయని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. పట్టణంలోని మదిన ఫంక్షన్ హాల్ వద్ద రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముస్లింల పిల్లల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలు, షాదీ ముబారక్ పథకాలను తీసుకువచ్చిందని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కుమారస్వామి ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణలో ప్రవేశపెడుతున్న పథకాలన్నీ అక్కడ ప్రవేశపెడతామని మాజీ మంత్రి ఇబ్రహీం చెప్పడం మన సీఎం కేసీఆర్ తీసుకొస్తున్న పథకాలే మార్గదర్శకమని అన్నారు. హరీశ్‌రావు ఒక ఆత్మ లాంటివాడని, ప్రభుత్వం ఇక్కడున్నా హరీశ్ రావు మాత్రం ఆత్మలాగా ప్రతి చోటా తిరుగుతాడని కర్ణాటకకు చెందిన మాజీ కేంద్రమంత్రి సయ్యద్ ఇబ్రహీం అన్నారు. కెసిఆర్ పాలన దేశానికి ఆదర్శమని, రాబోయే ఎన్నికల్లో హరీశ్ రావుకు కనివిని రీతితో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కర్ణాటకలో కుమారస్వామి ప్రభుత్వం ఏర్పడుతుంది, అందుకు సీఎం కేసీఆర్ పూర్తిస్థాయిలో సపోర్ట్ చేస్తున్నారని, 34 సంవత్సరాలకే నా కొడుకును ఎమ్మెల్యేగా చేశా, హుంనబాద్ నియోజకవర్గ ప్రజలకు సేవలు అందిస్తున్నడు నా కుమారుడని, ఢిల్లీలో తెలుగువాడు జెండా ఎగర వేసే సమయం ఆసన్నమవుతుందని, అది కేసిఆర్ ఎగరవేస్తాడని అన్నారు. ఎన్నికల సమయంలో కొత్త బిచ్చగాళ్ళలాగా ఆ ఈ పార్టీలు వస్తారని, వారిని నమ్మొద్దు, అభివృద్ధి చేస్తున్న బి ఆర్ ఎస్





నే నమ్మండి అని అన్నారు. హరీశ్ రావు లాంటి గొప్ప నాయకుడు ఈ ప్రాంతంలో దొరకడం మీరందరూ అదృష్టవంతులని, హరీశ్ రావు సేవలు బీదర్‌కు అందించాలని కోరారు. అనంతరం ఒకరికొకరు పండ్లను తినిపించుకొని, ప్రార్థనలు చేశారు. అంతకుముందు పట్టణంలోని కొండ మల్లయ్య గార్డెన్స్ లో రాష్ట్ర ప్రభుత్వంచే అధికారికంగా ముస్లింలకు రంజాన్ కానుకలను మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ లు పేద ముస్లింలకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా రంజాన్ పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వమే దుస్తుల పంపిణీ చేయడం, ఎమ్మెల్యేలు, మంత్రులు, స్వయంగా సీఎం ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. మీ పిల్లలను మంచిగా చదివించాలని రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసిందని, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో కొన్ని ఖాళీలు మిగిలే ఉన్నాయని, వాటిని కూడా భర్తీ చేసి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్నింటా అభివృద్ధిలో సిద్దిపేట ముందుందని, తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని, యూజీడీ వచ్చాక దోమల బాధ తీరిందని, ఇల్లు శుభ్రంగా ఉంటే సరిపోదు, మీ వీధి, పట్టణం శుభ్రంగా ఉండాలని ఇందు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా స్వచ్ఛ సిద్దిపేటలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలను పూర్తిగా పరిష్కరించడం జరిగిందని, అన్నీ రకాల సేవలకు 200 మంది వైద్యులు అందుబాటులో ఉన్నారని, పేదవాళ్ళు ప్రయివేటుకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులకు గురి కావొద్దని అన్నారు. కోమటి చెరువును సుందరంగా తీర్చిదిద్దినట్లు, గతంలో సెలవుల్లో హైదరాబాద్ వెళ్లే వాళ్లు.. కానీ ఇప్పుడే వాళ్లే సిద్దిపేటకు వస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ మాట్లాడుతూ.. ఇప్పటికే మైనార్టీల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేస్తూ వస్తుందని, రాబోయే రోజుల్లో మరింత ఎక్కువ కార్యక్రమాలు చేపట్టనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంతి జీవన్ పాటిల్, ఆర్డీఓ అనంతరెడ్డి, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్లు రియాజ్, మోయిజ్, వజీర్, ఆర్టీఏ మెంబర్ ఇర్షద్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట : వైద్య విద్యార్థులకు మంత్రి ఆర్థిక సహకారం అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.



నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, మంత్రి పడుతున్న తపనకు తనవంతుగా భాగస్వామ్యం కావాలని అమెరికాలో ఉంటున్న హరీశ్‌రావు మిత్రుడు కిరణ్ సహకారంతో సిద్దిపేటకు చెందిన ఇద్దరు మెడిసిన్ విద్యార్థులకు లక్ష రూపాయల ఆర్థిక చేయూత నిచ్చారు. ఒకరు మెడిసిన్, మరోకరు నర్సింగ్ చదువు చదవాలనే తపన, ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో మంత్రి హరీష్ రావు ఆర్థిక చేయుత నిచ్చి చదువు కు భరోసా..మానసికంగా మనోధైర్యం ఇచ్చారు. ఎన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన నిరుపేదలు పంపరి సౌమ్య నల్గొండ జిల్లా లో ప్రభుత్వ వైద్య కళాశాల మెడిసిన్ సీటు వచ్చింది, హాస్టల్ మెస్ కాలేజ్ ఇతర ఖర్చు కు ప్రతి సంవత్సరం రూ.50 వేలు అవుతాయ్, తండ్రి లేక తల్లి ఎం చేయలేని పరిస్థితిలో మంత్రి తన చదువు కు ఆర్థిక చేయుత నిచ్చి భరోసా నిచ్చారు. గుర్రాల గొంది గ్రామానికి బెజగం మనిష ఇటీవలే తల్లి తండ్రులను కోల్పోయింది. డిగ్రీ పూర్తి చేసి నర్సింగ్ చేయాలనే తపన.. తల్లి తండ్రులు లేక.. ఆర్థిక స్తోమత లేక నేను ఇక ఎమ్ చదవ లేను ఇంటికే పరిమితం అవుతా అనే సమయంలో మంత్రి హరీశ్‌రావు నేను ఉన్నా అని, చదువుకు సహాయం చేస్తామని, ఈ రోజు మనిషకు రూ.50 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మంత్రికి ఋణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజనేయులు, ఎంపీటీసీ హరీష్, నాయకులు ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ కనకయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇండ్లు నిర్మించి ఇవ్వకుంటే ఆందోళన

- ఆక్రమణకు గురైన భూముల్లో పార్టీ జెండాలు
- సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-కొమురవెల్లి

పట్టా సర్టిఫికెట్ ఉన్న లబ్ధిదారులకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వకుంటే ఆందోళన చేపడుతామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం ఐనాపూర్ శివారులోని సర్వేనెంబర్ 213ఏలో ఇండ్లులేని నిరుపేదలతో కలిసి ఆక్రమణకు గురైన స్థలంలో జెండాలు పాతారు. అనంతరం ఐనాపూర్ మాజీ సర్పంచ్ వేములవాడ ప్రమీల అధ్యక్షతన జరిగిన సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ 1999 వ సంవత్సరం లో ఐనాపూర్ శివారులోని



సర్వేనెంబర్ 213ఏలో 2 ఎకరాల 20 గుంటల స్థలాన్ని గోపాల చారి అనే పట్టాదారు వద్ద తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో అధికారులు ఖరీదు చేసి అయినాపూర్ గ్రామానికి చెందిన ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి 86 మంది లబ్ధిదారులకు ప్లాట్లు కేటాయించిందని తెలిపారు. లబ్ధిదారులు అప్పుడున్న ఆర్థిక ఇబ్బందుల వల్ల నిన్ను నిర్మించుకోలేదని తెలిపారు. ఆ సర్వే నెంబరు ఇండ్లకు చెందిన భూమిగానే రికార్డుల్లో నమోదు కూడా చేశారని ధరణి వెబ్సైట్ వచ్చిన తర్వాత సంబంధిత పట్టేదారు అతను కబ్జా లేకున్నా దొంగ కాగితాలు సృష్టించి పట్టా పాస్ పుస్తకాలు పొంది దానిని అమ్మడం కోసం ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు. ఐనాపూర్, రసూలాబాదు గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలు చాలామంది ఉన్నారని ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన వారందరికీ ఆ స్థలంలో ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అక్రమంగా ధరణిలో పట్టా పాసుబుక్కు పొందిన వ్యక్తి పాస్ బుక్ ను రద్దు చేయాలని అధికారులను కోరారు. లేనిపక్షంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, ఐనాపూర్ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు అత్తిని శారద, ,దాసరి ప్రశాంత్ ,అరుణ్ కుమార్ మండల నాయకులు బక్కెల్లి బాలకిషన్, పుల్లంపల్లి సాయిలు, నరసవ్వ, విజయ, సత్యవ్వ, బాల నర్సవ్వ, గోరంటి, ఎస్.కె మౌలానా, అంజయ్య, సుజాత, ఆంజనేయులు, సంజు మహేశ్వరి, రేణుక శ్రీలత, సువర్ణ, పద్మ పాల్గొన్నారు.

టీవీఎస్ లూనాను ఢీ కొట్టిన ఆటో

- ఇద్దరు మృతి • అంబులెన్స్ వాహనం నిర్లక్ష్యంతోనే ఘటన

నవతెలంగాణ జోగిపేట



అందోల్ మండలం జోగిపేట - డాకూర్ ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు జోగిపేట ఎస్సై సౌమ్యా నాయక్ కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. టేక్మాల్ మండలం పాల్వంచ గ్రామానికి చెందిన ఏర్పుల సంగయ్య(50), భార్య బాగమ్మ, డాకూర్ గ్రామం చెందిన చెన్న మొల్ల మొగులయ్య(60) టీవీఎస్ లూనాపై జోగిపేట నుంచి డాకుర్ వెళుతున్నారు. డాకూర్ వైపు నుంచి అతివేగంగా వస్తున్న ఆటో వీరి లూనాను బలంగా ఢీకొట్టడంతో సంగయ్య అక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తి మొగులయ్యను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడినుంచి మెరుగైన వైద్య చికిత్స కోసం సంగారెడ్డికి రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ కొద్ది గంటల్లోనే మృతి చెందినట్లు ఆయన తెలిపారు. భాగమ్మ ను వైద్య చికిత్సల కోసం జోగిపేట ప్రభుత్వాసుపత్రి తరలించారు. భూమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అంబులెన్స్ వాహనం నిర్లక్ష్యంతోనే ఇద్దరి ప్రాణాలు గాల్లో కలిశాయి. ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలై రక్తం ఎరులై పారుతుంటే 108 వాహనానికి కాల్ చేసిన గంట వరకు అక్కడికి రాలేదు. నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట పట్టణంలో 108 అంబులెన్సులు అందుబాటులో ఉంటాయి. అక్కడి నుంచి ప్రమాద స్థలానికి ఐదు నిమిషాల్లో చేరుకోవచ్చు. ప్రత్యక్ష అక్కడే ఉన్న దళిత సంఘాల నాయకుడు దేవదాస్ 108 వాహనం తొందరగా వచ్చి ఉంటే ప్రాణాలు నిలిచేవని, అది రాకపోవడంతోనే ఇద్దరు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

జీవో 17ను రద్దు చేయాలి

- స్థలం ఉన్న వికలాంగులకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇవ్వాలి
- ఎన్పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి ఏం అడివయ్య

నవతెలంగాణ-నారాయణఖేడ్



ఆసరా పెన్షన్ల మంజూరుకు ఆదాయ పరిమితి నిబంధన విధించే జీ.వో 17ను వెంటనే రద్దు చేయాలని, వికలాంగుల పెన్షన్ రూ.10 వేలకు పెంచాలనీ ఎన్పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి ఏం అడివయ్య ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎన్పీఆర్డీ నారాయణఖేడ్ నియోకవర్గస్థాయి కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతూ... తెలంగాణలో 43.02 లక్షల మంది వికలాంగులు ఒక్కటి కంటే ఎక్కువ వైకల్యాలు కలిగి.. రాష్ట్ర జనాభాలో 12.02శాతం వికలాంగులు ఉన్నారన్నారు. జనాభా పెరుగుదలకు అనుగుణంగా సంక్షేమ పథకాల్లో 12 శాతం వికలాంగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ కల్పించేందుకు ప్రత్యేక చట్టం చేయాలన్నారు. వికలాంగుల కుటుంబాలకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు. వైకల్య ధృవీకరణ పత్రం కలిగిన వికలాంగులకు బస్సులు, రైల్వేలలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాక్ పోస్టుల భర్తీ చేయాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో వికలాంగులకు స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారికి ఉచిత కోచింగ్ ఇవ్వాలన్నారు. 40శాతం వైకల్యం కలిగిన వికలాంగులకుయు డీఐడీ కార్డులు వెంటనే పంపిణీ చేయాలన్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ప్రతి మండలానికి 25 యూనిట్లు కేటాయించాలన్నారు. ఆసరా పెన్షన్ల మంజూరుకు ఆదాయ పరిమితి నిబంధన ఎత్తి వేయాలన్నారు . జివో 17ను వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలోడి ఆర్డీఏ ద్వారా వికలాంగులకు ప్రత్యేక గ్రూపులు ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేయాలనీ అన్నారు. మండల, జిల్లా వికలాంగుల సమైక్య సమావేశాలు జరపాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, సామూహిక ప్రాంతాలన్నీ అవరోధరహితంగా మార్చాలనీ డిమాండ్ చేశారు. వైకల్యం తీవ్రతను బట్టి బ్యాటరీ వీల్ చైర్స్, మోటరైజెడ్ వెహికల్స్ ఇవ్వాలన్నారు. ప్రతి నెల సదరం క్యాంపు ఏర్పాటు చేసి, 21రకాల వైకల్యాలకు ధృవీకరణ పత్రాలు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో ప్రతి ఒక్కరికి జాబ్ కార్డ్ ఇచ్చి పని కల్పించాలన్నారు. వికలాంగుల కుటుంబాలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ప్రతి వికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డు మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం బస్వరాజు పాటిల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో 5శాతం కేటాయించాలన్నారు. మున్సిపాలిటీ, మండల పరిషత్ పరిధిలోని షాపింగ్ కాంప్లెక్సుల్లో 5 శాతం షాపులు కేటాయించాలని డిమాండ్ చేశారు. వినికిడి పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా చేసి. అవసరమైన పరికరాలు ఇవ్వాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో ప్రభుత్వమే ఉచితంగా ఆటిజం ట్రీట్ మెంట్ చేయాలన్నారు. ఆటిజం థెరపీ కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసిన వారికి పరికరాలు వెంటనే పంపిణీ చేయాలన్నారు. మహిళా వికలాంగులకు స్వయం ఉపాధి కోసం శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం నాయకులు ప్రకాష్ రావు, సంగమేశ్వర్, తుకారాం, లక్ష్మి, సాయిలు, సురేష్, రాములు, దవేద్, కుమ్మరి శ్రీనివాస్, భ్రమరంభ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్

నవతెలంగాణ-మద్దూరు



ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కోడిపల్లి ప్రశాంత్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ హైకోర్టు జూన్ 13 కు వాయిదా పడిన బదిలీల కేసును ముందుకు జరిపించి, వేసవిసెలవుల్లోనే బదిలీలు, పదోన్నతులు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్ మెంట్ అధారిటీ (పిఎఫ్ఆర్డిఎ) చట్టాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యావిధానం పేరిట ప్రభుత్వ విద్యారంగాన్ని ధ్వంసం చేస్తున్నదని, ఎన్సీఈఆర్టీ సిలబస్‌లో మొఘలుల చరిత్ర, గాంధీ హత్య గుజరాత్ అల్లర్లు వంటి పాఠ్యాంశాలను తొలగించటాన్ని తీవ్రంగా ఆయన ఖండించారు. గత సంవత్సరం వేసవిలో ఎస్సెస్సీ పరీక్ష విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు జమ చేయాలని నెల మొదటి తేదీన జీతాలు ఇవ్వాలని, ట్రెజరీ లో ఆమోదం పొందిన బిల్లులన్నింటికీ జాప్యం లేకుండా నగదు విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న మూడు డిఏలు వెంటనే ప్రకటించాలని కోరారు.


నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

ఉద్యోగ, ఉపాధ్యాయ కాన్సిట్యూషనల్ మార్చ్

నవతెలంగాణ-సంగారెడ్డి



నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి.. పాత పెన్షన్ విధానాన్ని పునర్దరణ చేయాలని కోరుతూ ఆదివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఐబి నుండి కలెక్టరేట్ వరకు ఉద్యోగ, ఉపాధ్యాయుల కలిసి కాన్సిట్యూషనల్ మార్చ్, భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద సిపిఎస్ రద్దు చేయాలని నిర్వహించిన సభలో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు వ్యతిరేకంగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తీసుకొచ్చిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని హెచ్చరించారు. నూతన ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ సిపిఎస్ విధానాన్ని రద్దు పరిచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే పార్టీలకే రాబోయే ఎన్నికల్లో తమ మద్దతు ఉంటుందన్నారు. టీఎస్ సీపీఎస్ఈయు రాష్ట్ర సహాయ అధ్యక్షులు పూల శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తలారి శ్రీనివాస్, కటకం శ్రీనివాస్, ప్రవీణ్, మున్నూరు ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు రామచందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి వరప్రసాద్, కోశాధికారి మల్లేశం, టి పి టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు అశోక్, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మదన్ గోపాల్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు, ఉద్యోగ ఉపాధ్యాయ సభ్యులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి పేదలకు ఓ వరం..

నవతెలంగాణ-కల్హేర్

సీఎం సహాయ నిధి పేదలకు ఓ వరంలా మారిందని ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. మండ లంలోని బీబీపేటకు చెందిన వి.భూమయ్యకు రూ.7000, అదే గ్రామానికి చెందిన బి.సుధాకర్‌కు రూ.25,000 సీఎం సహాయ నిధి డబ్బులు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కులను లబ్ధిదా రులకు అంతర్గావ్ గ్రామంలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన పేదలకు వైద్య ఖర్చులు భారం కావొద్దనే ఉద్దేశంతో సీఎం సహాయ నిధి కింద చెక్కులను మంజూరు చేసి చేస్తున్నారన్నారు. అర్హులైన పేదలు ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జార మైపాల్ రెడ్డి, బిబీ పేట సర్పంచ్, కల్హేర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, పార్టీ సిర్గాపూర్ మండలాధ్యక్షుడు సంజీవరావు పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



పిల్లల ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-నారాయణఖేడ్

సిర్గాపూర్ మండలంలోని గరుడేగావ్ గ్రామానికి చెందిన నితీష్ పాటిల్ ఖేడ్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జ్ఞానేశ్వర్ చిల్డ్రన్స్ క్లినిక్‌ను ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆసుపత్రి యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, ఖేడ్ జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,వైస్ ఎంపీపీ మాధవ రావు, ఖేడ్ మండల ఎంపీపీ తనయులు రమేష్ చౌహాన్, పార్టీ కంగ్టి మండలాధ్యక్షులు సంతోష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



సాయిబాబా ఆలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-పటాన్‌చెరు



మండలంలోని ఘనపూర్ గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ షిర్డీ సాయి బాబా దేవాల యం ఏడో వార్షికోత్సవం ఎంపీటీసీ బాసి రెడ్డి నీనా రెడ్డి, మండల రైతు సంఘం చైర్మెన్ బాసి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం భక్తుల కోలహాలం మధ్య కన్నుల పండుగ్గా జరిగింది. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ముత్తంగి గ్రామ పరిధిలోని దివ్య వాక్కు కేంద్రం చర్చిలో ఏర్పాటు చేసిన ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అన్ని మతాల సారాంశం ఒక్కటే నని ప్రతి ఒక్కరూ పరమత సహనాన్ని పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మాల్లో శాసన మండలి మాజీ చైర్మెన్ భూపాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ముత్తంగి గ్రామ సర్పం చ్ ఉపేందర్, ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

లింగంపల్లి చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-రామచంద్రాపురం

సామాజిక సేవ కార్యక్రమాల్లో జిఎంఆర్ ఆటో అసోసియేషన్ మరింత ముందు ఉండాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామ చంద్రాపురం డివిజన్ పరిధిలోని లింగంపల్లి చౌరస్తాలో జిఎంఆర్ ఆటో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నగేష్, పృథ్విరాజ్, ఆటో అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

తస్మాత్ జాగ్రత్త.. జారి పడితే ప్రమాదమే

నవతెలంగాణ-హత్నూర



ప్రస్తుతమున్న పరిస్థితుల్లో రోడ్డు మీద ప్రయాణమంటేనే ప్రజలు జంకుతున్నారు. ఎప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయో అర్థం కాని దుస్థితి నెలకొన్నది. అలాంటిది ఆదివారం మండలంలోని మల్కా పూర్ గ్రామ చౌర స్తాలో దౌల్తాబాద్-పటాన్‌చెరు రహదారిపై ఓ డ్రైవర్ ట్రాక్టర్‌లో విద్యుత్ స్తంభాల ను వేసుకుని వాటికి ఏమి కట్టకుండానే ప్రమాదకరంగా తరలిం చాడు. ఆ స్తంభాలు జారీ రోడ్డు మీద పడితే పెద్ద ప్రమాదమే సంభవించేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. భద్రతా చర్యలు తీసుకుని ఇలాంటి వాటిని తరలించా లని సూచిస్తున్నారు.

అంబేద్కర్ మహా విగ్రహాన్ని నిర్మించిన కేసీఆర్ చరిత్రలో నిలుస్తారు



నవతెలంగాణ-సంగారెడ్డి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడు గుల మహా విగ్రహాన్ని నిర్మించడం, నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ దేశ చరిత్రలో నిలిచిపోతారని హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ అధ్యక్షులు రాహుల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేల కులాలు, వంద ల మతాలు, విభిన్న జాతులున్న ఈ దేశానికి మార్గ నిర్దేశక రాజ్యాం గాన్ని అందిం చిన అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తూ, ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటకు కట్టుబడి, అతి తక్కువ సమయంలో 125 అడుగుల అంబేద్కర్ మహా విగ్రహాన్ని నిర్మించి జాతికి అంకి తం చేసిన దార్శనికుడు కేసీఆర్ అంటూ కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా దేశ నూతన పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశా రు. ఈ కార్యక్రమంలో సభ్యులు అఖిల్, రఘు, పృథ్వి, శ్రీకాంత్, అరుణ్, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో మాందాపూర్

నవతెలంగాణ- కొండాపూర్



మండల పరిధిలోని మాందాపూర్ గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నది. ఏండ్లు గడిచినా ఈ గ్రామం అభివృద్ధికి నోచుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికీ సరైన తాగునీరు అందడం లేదని, మౌలిక సదుపాయాలు కల్పించడంలో పాలకులు సంబంధిత అధికారులు ముందుకు రావడం లేదని ఆరోపిస్తున్నారు. గ్రామంలో మంజూరైన సీసీరోడ్ల నిర్మాణం గానీ, మిషన్ భగీరథ పనులు నేటికీ పూర్తి కాలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వెలగని వీధి దీపాలు..

కొన్ని నెలలుగా వీధిలైట్లు సక్రమంగా వెలగడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. చీకట్లో ప్రయాణిస్తున్నప్పుడు సరిగ్గా కనపడక ప్రమాదాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీకట్లో పాముల భయంతో కంటిమీద కునుకు ఉండడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖలో ఉన్నత అధికారులు స్పందించి వీధిలైట్లు, సీసీరోడ్లు, తాగునీటి సౌకర్యాలను యుద్ధ ప్రాతిపదికన అందించాలని కోరుతున్నారు.

గురుకుల విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ గురుకుల పాఠశాల నుంచి అదృశ్యమైన మహేష్ అనే విద్యార్థి చెరువలో పడి మృతి చెందిన విషయం విధితమే. అయితే విషయం తెల్సుకున్న కేవీపీఎస్ బృందం చెరువు దగ్గరికి వెళ్లి.. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. న్యాయం చేయాలని విద్యార్థి బంధువులతో కలిసి ఆందోళన చేపట్టారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు మాట్లాడుతూ.. ఈ ఘటన పై వెంటనే.. పై అధికారులు స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. హాస్టల్ సిబ్బందిపైనా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. మృతుడి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి.. రూ.25 లక్షల నష్ట పరిహారం అందజేయాలన్నారు. అంతేకాకుండా మూడెకరాల భూమి, ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలన్నారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి నర్సాపూర్ శంకర్, గంగ్వార్ సంజీవ్ కుమార్, నిజాంపేట్ మండల కేవీపీఎస్ సంఘం నాయకులు రాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి : కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజగౌడ్



ఎన్నో ఆశలతో చదివిస్తున్న కొడుకు.. అకస్మాత్తుగా శవమై తేలి రావడం ఆ కుటుంబానికి తీరని లోటు. ఆ విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలి. బాధితుడి ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.

పారామెడికల్ కోర్సుల్లో పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

నవతెలంగాణ-సంగారెడ్డి

పారామెడికల్ కోర్సుల్లో పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ సదుపాయాలు కల్పిస్తున్నామని హెచ్ఐఎంఎస్ కళాశాల చైర్మెన్, టి. డా.కృష్ణమూరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారామెడికల్ స్ట్రీమ్‌లో వృత్తి విద్యా కోర్సుల ప్రవేశాలకు ఆహ్వానిస్తున్నామన్నారు. స్వల్పకాలిక, జాబ్ ఓరియెంటెడ్ పారామె డికల్ కోర్సులు (నర్సింగ్, ల్యాబ్ మరియు ఫార్మసీ) మరియు ఆపరేషన్ థియేటర్, ఇంటెన్సివ్ సంరక్షణ, సాంకేతిక నిపుణులు హెచ్ఐఎంఎస్ కళాశాలలో అందిసా రన్నారు. ఈ కోర్సులకు రాష్ట్ర సాంకేతిక విద్యా సంస్థ గుర్తింపు మరియు తక్కువ రుసుంతో అందిస్తారన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఉద్యోగ సాయం చేస్తారన్నారు. ఈ సదవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

లింగాయత్‌లను ఓబీసీలో చేర్చేందుకు కృషి

- ఎంపీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-రామచంద్రాపురం

సమాజంలో కులం, మతం, వర్ణం, లింగ విభేదాలు లేవని.. అందరూ ఒకటేనని 12వ శతాబ్దంలోనే విశ్వ వ్యాప్తంగా చాటి చెప్పిన మహనీయుడు విశ్వగురు మహాత్మ బసవే శ్వరుడని, ఆయన స్ఫూర్తితో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రా పురం డివిజన్ పరిధిలోని బీరంగూడ చౌరస్తాలో నూతనం గా ఏర్పాటు చేసిన 12 అడుగుల మహాత్మా అశ్వారుడ బసవే శ్వరుడి కాంస్య విగ్రహాన్ని ఆదివారం ఉదయం మెదక్ ఎంపీ కేపిఆర్, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. వీరశైవ లింగాయత సమాజం విజ్ఞప్తి మేరకు రూ.30 లక్షల సొంత నిధులతో ఎమ్మెల్యే జీఎంఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశా రు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. 12వ శతాబ్దంలోని కులరహిత సమాజం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి మహాత్మ బసవేశ్వరుడు అని కొనియాడారు. సమ సమాజ స్థాపనకై దేవుడిని భక్తుడి వద్దకు తీసుకువచ్చే ఇష్ట లింగ పూజ కార్యక్ర మాన్ని తీసుకువచ్చారన్నారు. బసవేశ్వరుడు బోదనలు నేటి



సమాజానికి ఎంతో అవసరమన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ బసవేశ్వరుడి జయంతిని అధికారికంగా నిర్వహించడంతోపాటు ట్యాంకు బండ్ పైన ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. దీంతోపాటు కోకాపేటలో వీరశైవ లింగాయతుల కోసం ఎకరా స్థలం కేటాయించి భవనాన్ని నిర్మిస్తున్నార న్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలన రంగంలోనూ లింగాయత్ కులస్తులకు ముఖ్య మంత్రి కేసీఆర్ తగు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో స్త్రీ పురుషుల మధ్య లింగ విభేదాలను తొలగించడానికి కృషిచేసిన గొప్ప అభ్యుదయవాది బసవేశ్వరుడని కొనియాడారు. కులాలు, మూఢనమ్మకాలు, స్వార్థపరుల సృష్టి అంటూ వాటిపై సమరభేరి మోగించారన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. భవిష్యత్ తరాలకు ఆయన చూపిన మార్గం తెలియ జేయాలన్న లక్ష్యంతోనే రూ.30 లక్షల సొంత నిధులతో జాతీయ రహదారి పక్కన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశా మన్నారు. దీంతోపాటు బీరంగూడ గుట్టపైన వెయ్యి గజాల స్థలాన్ని వీరశైవ లింగాయత్ కులస్తుల కేటాయించి భవన నిర్మాణానికి సహకారం అందించబోతున్నట్లు ప్రకటించారు. అనునిత్యం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీసీ కమిషన్ సభ్యులు శుభ ప్రద పటేల్, పీఠాధిపతులు ప్రసంగించారు. ఈ కార్యక్రమ ంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, మెట్టు కుమార్ యాదవ్, ఎంపీపీ దేవానందం, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీని యర్ నాయకులు జైపాల్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు వీరశైవ లింగాయత్ సమాజం ప్రతినిధులు పాల్గొన్నారు.



సాధుల్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-హత్నూర

మండల పరిధిలోని సాధుల్ నగర్‌లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మహిళా కమిషన చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మధుస్‌రెడ్డిలు ఆదివారం ప్రారంభి ంచారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంద రివాడు అని కొనియాడారు. ఆయన రాసిన రాజ్యాంగం వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. అందుకు 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం కేసీఆర్ నిర్మిం చడం అందరికీ ఆదర్శమన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ సమానత్వం పాటించాలన్నారు. నేటి యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి చదువుతూ పోరాడాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వావిలాల నరసింహు లు, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ భాస్కర్‌గౌడ్, ఎంపీటీసీ సభ్యులు రాజేందర్, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



నవతెలంగాణ-పటాన్‌చెరు

రంజాన్ పవిత్ర పర్వదినాన్ని ప్రతి ముస్లిం ఆనంద ోత్సాహాల మధ్య నిర్వహించుకోవాలన్న సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిఏటా రంజాన్ తోఫాలను పంపిణీ చేస్తున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని వివిధ మసీదుల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో ముస్లింలకు రంజాన్ తోఫాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో హిందు, ముస్లిం, క్రిస్టియన్లకు సమానంగా చూస్తూ వారి వారి పండుగలకు కేసీఆర్ బతుకమ్మ చీరెలు, రంజాన్ తోఫాలు, క్రిస్మస్ కానుకలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. రాష్ట్రంలో పేద, ధనిక అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరు సంతోషంగా పండుగ జరుపుకోవాలన్న లక్ష్యంతోనే ప్రతి పండుగకు కేసీఆర్ కానుక అందిస్తున్నారన్నారు. ఈ ఏడాది అన్ని మతాల వారు కలసి ఈద్ ఉల్ ఫితర్‌ను సంతోష వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ముస్లింల కోసం మైనార్టీ కళాశాలలు, పాఠశాలలు, గురుకులాలు, షాదీ ముబారక్, మోజంలకు జీతాలు ఇలా ఎన్నో పనులు సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మైనార్టీ విభాగం అధ్యక్షులు అజ్మత్, మైనార్టీ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఈ దేశంలో కుల నిర్మూలన సాధ్యం కాదు

- సంచార జాతిలో ఇప్పటికే 670 కులాలు పెరిగాయి
- భవిష్యత్తులో ఇంకెన్ని పెరుగుతాయో చెప్పలేం
- సామాజిక సమరసత రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్

నవతెలంగాణ-ఝరాసంగం

'వృత్తుల ద్వారానే కులాలు వెలిశాయి. వృత్తుల్లో సమానత్వాలు లేకపోవడం వల్లనే వివక్షకు గురవుతు న్నాయి. ఈరోజు దేశంలో సంచార జాతిలో 670కి పైగా కులాలు ఉన్నాయి. భవిష్యత్తులో ఇంకెన్ని కులాల పెరుగుతా యో చెప్పలేము. ఈ దేశంలో కులాలను తీసివేయడం గాని, కులాల్ని నిర్మూలించడం సాధ్యం కాదు' అని సామాజిక సమరసత రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ అన్నారు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బర్దిపూర్‌లో గల శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో శనివారం రాత్రి సామాజిక సమరసత, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను నిర్వ హించారు. ముందుగా గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి ఆశ్రమం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ ఉషారాణి హాజర య్యారు. ఈ సందర్భంగా అప్పల ప్రసాద్ మాట్లాడుతూ.. దేశంలో కూడు, గూడు, నీడ మాత్రమే కాదు మనిషికి భౌతికమైన జీవనం, మనిషి మనసు వికాసం చెందాలంటే ధర్మాన్ని పట్టుకుని నడవాలని కోరుకున్న మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. ప్రపంచంలోనే మొదటగా మనసు మీద పరిశోధన చేసిన దేశం ఏదైనా ఉందంటే అది భారత్ ఒక్కటే అన్నారు. అనేక అవమా నాలను ఎదుర్కొని జాతి కోసం మంచి భవిష్యత్తును అందిం



చిన ఋషి, మహర్షి అంబేద్కర్ అని అభివర్ణించారు. జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. సమాజంలో మనిషిని మని షిగా చూడడమే మానవ ధర్మమని, రాజ్యాంగం మనకు ఎన్నో హక్కులను కల్పించిందని, హక్కుల కోసం కాకుండా ఒక పౌరునిగా మన బాధ్యతల్ని మనం గుర్తుంచుకోవాలని అప్పుడే అంబేద్కర్‌కి నివాళులు అర్పించిన వారమవుతామని ఆమె పేర్కొన్నారు. ఆశ్రమంలో కులాలకు అతీతంగా వేదా లను నేర్పి ంచడం అభినందనీయమన్నారు. సామాజిక ఉద్య మకారులు ఢిల్లీ వసంత్ మాట్లాడుతూ.. అంబేద్కర్ తన జీవితకాలంలో ఎక్కువగా అర్థశాస్త్రం పైన తన పరిశోధన కొనసాగించరని, నేడు మనం అనుభవిస్తున్న పవర్ గ్రిడ్ ప్రాజెక్టులు గాని, ప్రస్తుతం రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం గురించి గతంలోనే ఆలోచన చేసిన ఒక్క గొప్ప దార్శనికుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం, 108 అవధూత గిరి మహారాజ్, ఆశ్రమ పీఠాధిపతి డాక్టర్. సిద్దేశ్వర స్వామి, ఎంపీటీసీ రాజు, గ్రామ సర్పంచ్ శివలక్ష్మి క్రిష్ణ, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, అంబేద్కరిస్టులు ఏఐఎ స్ఎస్‌డి ఎక్స్ జనరల్ సెక్రెటరీ దశరథ్, అంబేద్కర్ కో ఆపరే టివ్ సొసైటీ అధ్యక్షుడు రాంతీర్థ్ నర్సింలు, బూడిదిపాడ్ నర్సింలు, టిఎస్‌బిఏఎస్ ఈ రాష్ట్ర ప్రధనకార్యదర్శి తులసిరాం రాథోడ్, జిల్లా ప్రధనకార్యదర్శి అర్జున్ చౌహాన్, సభ్యులు విష్ణుక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ నియోజకవర్గ పరిదిలోని పంచగమ్మ గ్రామానికి చెందిన ముఖీన్ అప్పుల బాధతో మూడేండ్ల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో అతని భార్య గౌష బేగం, ముగ్గురు పిల్లలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 15 ఏండ్లు ఉన్న పెద్ద కొడుకు చదువు మానేసి కుటుంబ పోషణ కోసం కష్టపడుతున్నాడు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఈ పేదకుటుంబానికి రంజాన్ పండుగ వేళ పోలీస్ నరేం దర్.. ఉదయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొట్టి ప్రవీణ్ కుమార్, అంజగౌడ్ చేతుల మీదుగా నెలకు సరిపడా నిత్యవ సర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దత్తు రెడ్డి,



చాకలి విఠల్ ఇస్మల్ సాబ్, షాదుల్ తదితరులు పాల్గొన్నారు.



వంటింటి అగ్ని ప్రమాదాలపై జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-జోగిపేట

మహిళలు వంటింటి అగ్ని ప్రమాదాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని జోగిపేట ఫైర్ స్టేషన్ అధికారి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అగ్నిమాపక వారోత ్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక బృందావన్ కాలనీలో వంటింటి అగ్ని ప్రమాదా లు, ఎలక్ట్రికల్ ప్రమాదాలపై కాలనీ వాసు లకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాద నివారణ చర్య లు తెలుసుకోవాలన్నారు. వేసవిలో తగు జాగ్రత్తలు పాటిం చాలన్నారు. ఈనెల 20 వరకు అగ్ని ప్రమాద వారో త్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. జమిందార్ వీరేశం, కానిస్టేబులు గణేష్, దిలీప్, అర్జున్, విట్టల్, సతీష్ కుమార్ పాల్గొన్నారు.

అంతర్గావ్‌లో గోదాం నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-కల్హేర్

సిర్గాపూర్ మండలంలోని అంతర్గావ్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(డిసిసిబి) ఆధ్వర్యంలో నాబార్డ్ సహకారంతో రూ.40 లక్షలతో నూత నంగా నిర్మించనున్న గోదాం కోసం ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అంతర్గావ్ విట్టల రుక్మిణీ పీఠాధిపతి కరణ్ గజేంద్ర భారతి మహారాజ్‌తో కలిసి ఆదివారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అంతకుముందు ఎమ్మెల్యేకు రైతులు, ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఖేడ్ నియోజకవర్గం వ్యాప్తంగా గ్రామాల్లో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని నిల్వ చేయడం కోసమే గోదాములను నిర్మిస్తున్నామన్నారు. బీఆ ర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతుల ఆర్థికాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నదన్నారు. అందులో భాగంగానే రైతుబీమా, రైతుంధు పథకాలను తీసుకు వచ్చిం



దన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ జార మహిపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ మాధ వరావు పాటిల్, పార్టీ మండలాధ్యక్షుడు సంజీవ్‌రావు పాటి ల్, పీఏసీఎస్ చైర్మెన్ గుండు వెంకట్ రాములు, సర్పం చ్‌లు రవీందర్ పాటిల్, రవీందర్ రెడ్డి, సాయ గౌడ్, విజ య్, సంజీవ్‌రెడ్డి, మధు, మాజీ ఎంపీటీసీ రాములు పాల్గొన్నారు.

మహిళలు రాజకీయాల్లో ముందుండాలి



నవతెలంగాణ-జోగిపేట

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని.. మున్నూ రు కాపు మహిళలు రాజకీయంగా ఎదగాలని రాష్ట్ర మహిళా డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఆకుల లలిత అన్నారు. ఆదివారం జోగిపేట మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శ్రీరామ గార్డెన్‌లో నిర్వహించిన ఆందోల్ నియోజకవర్గ మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరై మాట్లా డారు. తాను కూడా ఎంపీటీసీ స్థాయి నుంచి ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ప్రస్తుతం కార్పొరేషన్ చైర్మెన్‌గా కొనసాగుతున్నట్టు తెలిపారు. మహిళా కార్పొరేషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 10 ప్రాంగణాలను ఏర్పాటు చేసి మహిళలకు వివిధ రంగాల్లో శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. శిక్షణల ద్వారా ఎంతోమందికి స్వయం ఉపాధి, వివిధ రంగాల్లో ఉద్యోగాలు కల్పించామ న్నారు. రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షుడు కొండా దేవయ్య మాట్లాడుతూ.. గత 15 ఏండ్లుగా మున్నూరు కాపు సంఘా లను సంఘటితం చేస్తూ, కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. తమ కులానికి సంబంధించి ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు వివిధ కార్పొరేషన్లలో చైర్మెన్‌లుగా, రాష్ట్రస్థాయి పదవుల్లో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపులు నలభై లక్షల మందికి పైగా ఉన్నారనీ, రానున్న ఎన్నికల్లో మున్నూరు కాపు కార్పొరే షన్ ఏర్పాటుకు ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తీసుకురావాల న్నారు. పిసిసి ఉపాధ్యక్షుడు గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. మున్నూరు కాపు సంఘం బలోపేతానికి తనవంతు సహాయ సహకారాలు ఉంటాయ న్నారు. జోగిపేట పరిసర ప్రాంతాల్లో మున్నూరు కాపు సంఘం భవనం కోసం అవసరమైన స్థలాలను సమకూర్చుకున్నట్ల యితే నిర్మాణానికి తన వంతు సహకారాలు అందిస్తాన న్నారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన ప్రము ఖులకు స్థానిక మున్నూరు కాపు సంఘం నిర్మాణ కమిటీ సభ్యులు శాలువాలు కప్పి జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మెదక్ మార్కెట్ చైర్మన్ బట్టి జగపతి, మున్నూరు కాపు రాష్ట్ర నాయకుడు డాక్టర్ వినయ్ కుమార్ పటేల్, మున్నూరు కాపు గ్రేటర్ హైదరాబాద్ అధ్య క్షులు పద్మ, సంగారెడ్డి మునూరుకాపు అధ్యక్షుడు యాదగిరి పటేల్, మహిళ అధ్యక్షురాలు సువర్ణ, కౌన్సిలర్ రేఖ ప్రవీణ్, ఆయా మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 26న సంగారెడ్డిలో పూలే అంబేద్కర్ జాతర

నవతెలంగాణ-సంగారెడ్డి

ఏప్రిల్ 26న సంగారెడ్డిలో పూలే అంబేద్కర్ జాతర నిర్వహించ నున్నట్టు కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ తెలిపారు. ఆట, పాట, మాటతో సంస్కృతిక కార్యక్ర మాలు ఉంటాయని.. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ కాసిం, బహుజన వాగ్గేయకారుడు మచ్చ దేవేందర్, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు హాజరవుతు న్నారన్నారు. ఈ మేరకు ఆదివారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) సంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యు లు ముఖ్య కార్యకర్తల సమావేశం సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడుతూ.. ఈనెల 26న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మహనీయుల జయంతుల సందర్భంగా జరిగే పూలే అంబేద్కర్ జాతర జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆట,పాట, మాట, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉస్మానియా యూనివ ర్సిటీ ప్రొఫెసర్ కాసిం బహుజన వాగ్గేయకారుడు మచ్చ దేవేందర్ కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు హాజర వుతున్నారన్నారు. గత తొమ్మిదేండ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్రలు చేస్తున్న దని.. మూడువేల సంవత్సరాల క్రితం నాటి మనువాద



సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొస్తున్నదన్నారు. మనిషిని మనిషిగా చూడని మనువాద సిద్ధాంతాన్ని తరిమికొడదా మని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, సామాజిక న్యాయాన్ని, లౌకిక వాదాన్ని కాపాడుకుందా మన్నారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడు కోవడం కోసం ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల కోసం, పేదలకు ఉచిత విద్య, వైద్యం కోసం పోరాడుదామన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి. అశోక్, జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరు శివకుమార్, న్యాయవాది సుభాష్, జిల్లా సహాయ కార్యదర్శి రామ్ చందర్, రాజు, నాయకులు దాస్, మహేష్, జయరాం ప్రభాకర్, దత్తు, శ్రీనివాస్, సతీష్ సామాజిక ఉద్యమ నాయకుడు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పక్షి వాలని చెట్టు కోనో కార్పస్

- ఊరూరా వేగంగా విస్తరణ
- మనుషులకు ప్రాణాంతకం
- వెంటనే తొలగించాలని శాస్త్రవేత్తల సూచన

నవతెలంగాణ-కొండాపూర్

పర్యావరణ పరిరక్షణలో, వాతావరణ సమతుల్యంలో వృక్షాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. అందుకే వృక్షాలను మనం కాపాడితే అవి తిరిగి మనకు ఆక్సిజన్ అందజేసి కాపాడతా యని చెబుతుంటారు. కానీ కొన్ని మొక్కల పెంపకం ఆరోగ్యానికే హానికరం అవుతుంటాయి. ఒకప్పుడు అరబ్ లాంటి విదేశాల్లో ఈ మొక్కలు విరివిగా పెంచేవారు. శంఖు ఆకారంలో ఉండే ఈ మొక్కలు చూడడానికి అందంగా కనిపి ంచేవి. దీంతో ఈ మొక్కలను విదేశాల నుంచి మన దేశంల ోకి దిగుమతి చేసుకుని పెంచడం ప్రారంభిం చారు. క్రమ



క్రమంగా అన్ని ఊర్లకు వాటి విస్తరణ జరిగింది.

మన రాష్ట్రంలోనూ పల్లె ప్రకృతి వనంలో భాగంగా ఈ మొక్కలను అధికంగా పెంచారు. రోడ్లకు ఇరువైపులా, గ్రామాల్లో విరివిగా నాటించారు. కానీ ఆ మొక్కల పెంపకం మానవ మనుగ డకే ప్రమాదమని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తుం న్నారు. ఆ మొక్కల మీద కనీసం పక్షి కూడా వాలదని.. అలాంటి మొక్కల పెంపకంతో ప్రజల ఆరోగ్యం దెబ్బతిం టుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోనో కార్పస్ ముక్క పుష్పాల నుంచి వెలువడే పుప్పడితో అలర్జీ కలుగుతుందని.. దానితో పాటు శ్వాస కోశ, క్యాన్సర్, అస్తమా లాంటి వ్యాధ ులు వచ్చే ప్రమాదమున్నదని హెచ్చరిస్తున్నారు. మొక్కల అంద వెనుక ఉన్న ప్రమాదాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించి.. జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఈ మొక్కలు అసలు విషయం తెలిసిన తర్వాత.. అరబ్ దేశాలు.. అమె రికా, ఆఫ్రికాండంలోని కొన్ని దేశాల్లో వీటి పెంపకం నిషేధిం చారు. ఏ రకంగా చూసినా మానవ మనుగడకు ఈ చెట్టు అత్యంత ప్రమాదకరమని.. అందుకే దీన్ని తక్షణమే నిషేధిం చి, నాటిన వాటిని వెంటనే తొలగించాలని పర్యావరణ ప్రేమికులు, ప్రజలు కోరుతున్నారు.

నవతెలంగాణ 3
మెదక్
సోమవారం 17 ఏప్రిల్ 2023



హిమాలయాల లాంటి వాడు హరీశ్ రావు

- ఎమ్మెల్సీ పారుఖ్ హుస్సేన్



నవతెలంగాణ-సిద్దిపేట

దేశాన్ని రక్షించడంలో హిమాలయ పర్వతాలు ఏ విధంగా సహాయపడుతున్నాయో సిద్దిపేట ప్రజల రక్షణకు మంత్రి హరీశ్ రావు ఆ విధంగా సహాయ, సహకారాలు అందిస్తున్నారని ఎమ్మెల్సీ పారుఖ్ హుస్సేన్ కొనియాడారు. ఆదివారం కేదారినాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో కేదార్ నాథ్ దర్శనానికి వెళ్లే భక్తులకు సొన్ ప్రయాగ వద్ద అన్నదానం నిర్వహించడానికి వెళ్లే లారీని మంత్రి హరీశ్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ మంత్రి అమర్‌నాథ్, కేదారినాథ్ వెళ్లే భక్తులకు తన వంతుగా సహకారం అందిస్తున్నారని, అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు, వారితో వచ్చే సహాయకులకు కూడా భోజనం అందిస్తున్నారని తెలిపారు. హిమాలయ పర్వతంలాగా సిద్దిపేట ప్రజలకు అన్ని విషయాలలో అండగా నిలుస్తున్నారని అన్నారు.

ముస్లింలకు జెడ్పీటీసీ ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-నర్సాపూర్

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రమైన శివంపేటలో ముస్లిం సోదరులకు జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆధ్వర్యంలో పట్టణంలోని మజీద్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం నిర్వహించిన ఇఫ్తార్ విందులో ముస్లింలతో కలిసి జెడ్పీటీసీ పబ్బ మహేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, ముస్లింలు పాల్గొన్నారు.

పాపన్నపేటలో వైకుంఠ రథం



నవతెలంగాణ-పాపన్నపేట

పాపన్నపేట మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వైకుంఠ రథాన్ని తయారు చేయించి కుర్తివాడ హనుమాన్ మందిరం వద్ద పూజలు జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వైశ్యులకే కాకుండా ఇతర కులాల వారికి కూడా అంతిమ సంస్కారాలకు వైకుంఠ రథాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గజవాడ రాజేశ్వర్ గుప్త కార్యదర్శి అశోక్ గుప్త. సహకార సంఘాల చైర్మన్‌లు త్యారల రమేష్ గుప్తా, గునిశెట్టి మల్లేశం గుప్తా, సిద్ధంశెట్టి దత్త రాజు గుప్త,మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

కేరళ ప్రజల కోసం ఆయుర్వేద కేంద్రం

- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



కేరళ ప్రాంతం నుంచి వచ్చి గజ్వేల్‌లో నివాసముంటున్న వారందరికీ వైద్య సౌకర్యం కోసం ఆయుర్వేద కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్ సంతోషిమాత దేవాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన కేరళ ఆయుర్వేద చికిత్స కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రాంతంలో ఐదు శతాబ్దాల నుంచి కేరళ ప్రాంతానికి చెందిన ప్రజలు వివిధ వ్యాపారాలలో స్థిరపడి ఇక్కడనే ఉంటున్నారన్నారు. గజ్వేల్ వ్యాపారానికి అనుకూల ప్రాంతంగా మారిందని, అందులో భాగంగా కేరళ ఆయుర్వేద చికిత్స కేంద్రం ఇక్కడ ఏర్పాటు చేసిన దీపు వర్గేష్‌ను అభినందించారు. నామమాత్రం రుసుముతో ప్రజలకు చేరువ కావాలని కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని వివిధ ఆరోగ్య సమస్యలకి పరిష్కారం దిశగా కేరళ ఆయుర్వేద చికిత్స కేంద్రం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి కౌన్సిలర్స్, గుంటుకు శిరీష రాజు, ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హాజా విరాసత్ అలి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరాకో ఆప్షన్ సభ్యులు, ఉమర్ బి ఆర్ ఎస్ నాయకులు, కేరళ ఆయుర్వేద చికిత్స కేంద్రం డాక్టర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల పరిధి లోని ఖాసింపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన జీడి స్వామి గౌడ్ కుమార్తె మౌనిక గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. గ్రామస్తుడు అందే ప్రతాప్ రెడ్డితోపాటు ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే రాంపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యాడారం నారాగౌడ్, నిజాంపేట మండల కేంద్రానికి చెందిన పెద్దపైడి రామకృష్ణారెడ్డి అనారోగ్యంతో మరణించగా ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సిద్ద రాములు, సొసైటీ చైర్మన్‌లు బాజా చంద్రం, అందే కొండల్ రెడ్డి, బాపు రెడ్డి, చల్మెడ ఎంపిటిసి బాల్‌రెడ్డి, బిజ్జ సంపత్, మావురంరాజు,, ఎల్.రాములు గౌడ్, రంజిత్ గౌడ్, అబ్దుల్ అజీజ్, నాయిని లక్ష్మణ్, రామచంద్రం నాయక్, పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రొసిడింగ్ పత్రాలు

నవతెలంగాణ-కోహెడ



మండలంలోని కూరెళ్ళ గ్రామం మీదుగా తంగళ్ళపల్లి ఎక్స్ రోడ్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికిగాను ఆదివారం సర్పంచ్ గాజుల రమేష్‌కు ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ పాలకవర్గ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసి, స్వీట్లు అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. గ్రామస్థుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నావంటూ సర్పంచ్‌ను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్థులకు ఎన్నో సంవత్సరాలుగా ఉన్న సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంతో పరిష్కారమైందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఆవుల మహేందర్, పార్టీ సీనియర్ నాయకులు కొక్కుల సురేష్, పాలకవర్గ సభ్యులు మార్గం తిరుపతి, గాజుల రవీందర్, బండారి నరేష్, ఈగ మల్లయ్య, సంపంగి రాంచంద్రం, కోనవేణి మంజుల రాజు, ఇట్టవేని రేణుక కొమురయ్య, చిట్యాల లక్ష్మీ శంకరయ్య, బండారి స్రవంతి రమేష్, పిడిశెట్టి రాజు, పొన్నాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఆదర్శ ప్రవేశ పరీక్ష

- 12 మంది విద్యార్థులు గైర్హాజర్

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రానికి అనుబంధ గ్రామమైన ఎల్లంపల్లి ఆదర్శ పాఠశాలలోని ప్రవేశాలకు అర్హత పరీక్షలు అదివారం ప్రశాంతంగా జరిగాయి. 6 నుంచి 10వ తరగతి వరకు నిర్వహించిన అర్హత పరీక్షలకు 101 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకోగా 89 మంది విద్యార్థులు హజరై 12 మంది గైర్హాజరైనట్లు ఆదర్శ విద్యాలయ ప్రధానాచార్యులు హర్జీత్ కౌర్ తెలిపారు.

అంత్యక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ నర్సాపూర్



నర్సాపూర్ మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పిఎసిఎస్ డైరెక్టర్ బ్యా గరి మొగులయ్య గుండెపోటు తో మృతి చెందాడు. ఆదివారం మొగులయ్య అంత్యక్రియలు స్వగ్రామమైన ఇబ్రహీంబాద్ గ్రామంలో జరిగాయి. ఈ అంత్యక్రియలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి పాల్గొన్నారు. మొగులయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు భోగ చంద్రశేఖర్, టీఆర్ఎస్ నాయకులు కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన డీసీసీ అధ్యక్షులు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని తిప్పనుగుల గ్రామంలో గొట్టిపర్తి బాలగోడు ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకొని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన వంతు సహాయంగా రూ.10 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లింగం గౌడ్, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, ఎండి నసీరుద్దీన్, మధుసూదన్ రెడ్డి, రజాక్ పల్లి నారా గౌడ్, చింతల స్వామి, మసూద్, మోహన్ రెడ్డి, కాకి రాజయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

- ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలి
- రైతుబంధు, రైతు బీమా దేశానికి ఆదర్శం
- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



నవతెలంగాణ-చిలిపిచెడ్

కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నర్సాపూర్ ఇంచార్జ్, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం కుర్మా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని అన్నారు. రైతుబంధు రైతు బీమా దేశానికి ఆదర్శమని అన్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణను సీఎం కేసీఆర్ భివృద్ధి పథంలో నడుపుతున్నారన్నారు. మిషన్ భగీరథతో ప్రతి ఇంటికి నీరందిస్తున్నామని అన్నారు. వ్యవసాయం దండగ కాదు పండగ అని చాటి చెప్పిన వ్యక్తి కేసీఆర్ అని ప్రశంసించారు. నర్సాపూర్ నియోజకవర్గంలో 52 కిలోమీటర్ల వ్యవధిలో మంజీరా నదిపై 14 చెక్ డాంలను నిర్మించిచడం జరిగిందన్నారు. వ్యవసాయానికి ఉచిత కరంటు అందించడంలో తెలంగాణ ప్రభుత్వం ముందున్నదన్నారు. కుల మతాలకు అతీతంగా పార్టీ కార్యకర్తల అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వాకిటి శశిధర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గౌరై వెంకట్ రెడ్డి ,చిలిపిచెడ్ మండల పార్టీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, వీరస్వామి, ఎంపీపీ వినోద, వైస్ ఎంపీపీ విశ్వంబర్ స్వామి, మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షురాలు లక్ష్మీ దుర్గా రెడ్డి, సొసైటీ చైర్మన్ రామచంద్రారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మాణిక్య రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ఎంసి విటల్, సయ్యద్ హుస్సేన్, షఫీ, దుర్గా రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-నర్సాపూర్



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని షాదీఖానాలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ముస్లిం మత పెద్ద వారి ఆచారం ప్రకారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లింలు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డిలు హాజరై మాట్లాడుతూ. రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని గుర్తు చేశారు. రంజాన్ పండుగను హిందూ ముస్లింలు సోదర భావంతో నిర్వహించుకోవాలని వారు సూచించారు .ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గౌరై వెంకట్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోగ చంద్రశేఖర్, నాయకులు శివకుమార్, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్, శశిధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సూరారం నర్సింలు, సత్యం గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

బాధిత కుటుంబాలను ఆదుకుంటా

- ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-పాపన్నపేట

ఈదురు గాలుల వల్ల దెబ్బతిన్న గృహాల యజమానులను ఆదుకుంటామని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి వెల్లడించారు ఆదివారం బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. ఇటీవల ఉరుములతో కూడిన ఈదురు గాలుల మూలంగా ఇండ్లకు సంబంధించిన రేకులు లేచిపోయి ఆర్థికంగా నష్టపోయిన వారికి, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్పర్ కుప్పకూలిపోయిన రైతులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు, ఇందులో భాగంగా సొంల తాండ, అమీర్య, తండాలకు వెళ్లి నష్టపోయిన వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్షణ సహాయం కోసం రూ.5 వేల చొప్పున ఏడుగురికి అందివ్వడమే కాకుండా స్వంత స్థలాలలో డబుల్ బెడ్ రూంల నిర్మాణం కోసం రూ. 3 లక్షల చొప్పున మంజూరు చేయనున్నట్లు ప్రకించారు. అంతే కాకుండా విద్యుత్ సరఫరా కోసం 36 స్థంబాల ఏర్పాటు కోసం ఎస్టిమేషన్ ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట స్థానిక సర్పంచ్ కిషన్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కుమ్మరి జగన్, సర్పంచులు గురుమూర్తి గౌడ్, నవీన్, కిష్టయ్య, తిరుపతి ఎంపీటీసీ సరస్వతి వెంకటేశం, ఏడుపాయల పాలక మండలి చైర్మన్ బాలా గౌడ్, దత్తు, గంగ్యా నాయక్, పుల్ సింగ్ తహసీల్దార్ మహేందర్, పాల్గొన్నారు.





ఖాసీంపూర్‌లో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

- హాజరైన ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండలం రజాక్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఖాసీంపూర్ గ్రామంలో ఆదివారం శ్రీ కాశీ విశ్వనాథ ఆంజనేయ స్వామి ఆలయంలో 16 వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో మహా గణపతి పూజ, పుణ్యా రక్షాబంధనం, అఖండ దీపారాధన,హోమం అభిషేకాలు నిర్వహించారు. ఆలయ నిర్మాణప్రదాత అందే ప్రతాప్ రెడ్డి శకుంతల దేవి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న గ్రామంలో అందే ప్రతాప్ రెడ్డి చొరవతో హనుమాన్ దేవాలయం నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. ధూపదీప నైవేద్యాలు, పూజలు జరగడం.గ్రామస్తులను భక్తి మార్గంలో నడిచేందుకు ఎంతో దోహదపడతాయన్నారు. ఆలయ నిర్వాహకులు ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డిని, డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డిలను శాలువాతో సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ ధర్మ సునీత నాగరాజు, ఉపసర్పంచ్ సత్యనారాయణ గౌడ్, సొసైటీ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, ఆలయ నిర్వాహకులు కుంట యాదగిరి, జీడిపెద్దనారా గౌడ్, నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు రామచంద్రం, చిన్న నారా గౌడ్, లౌడ్య సురేష్, రంజిత్ గౌడ్, మావురంరాజు, పుట్టిఅక్షయ్ కుమార్, జాలపోచయ్య, గర్గుల శ్రీనివాస్, జి పి.స్వామి, కాంగ్రెస్ నాయకులు లింగంగౌడ్, నారా గౌడ్, మధుసూదన్ రెడ్డి, పంజా మహేందర్, చింతల స్వామి, మోహన్ రెడ్డి, ముత్యాల మధుసూదన్ రెడ్డి, సిద్ధ రాములు, ప్రవీణ్ రెడ్డి, మసూద్, మ్యాదరి రాజు, సులేమాన్, పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

- జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండలంలోని సికింద్లాపూర్ గ్రామంలో అనారోగ్యంతో మరణించిన చేగూరి లక్ష్మీనర్సింహా గౌడ్ కుటుంబాన్ని జిల్లా ఆర్థిక, ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త ఆదివారం పరామర్శించారు. తన వంతు సాయంగా ఒక నెలకు సరిపడే నిత్యావసర సరుకులను, రూ.5 వేల ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మహేష్ గుప్త మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి బాధిత కుటుంబానికి తనవంతు సహకారం తప్పకుండ అందిస్తానని ఆయన తెలిపారు. సికింద్లాపూర్ గ్రామంలో బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందిస్తూ, ఆపదలో ఆదుకుంటున్న జడ్పీటీసీ మహేష్ గుప్తకు గ్రామస్తుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు సర్పంచ్ ఏనుగు సుధాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ రామారం నర్సిములు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరుణాకర్ రెడ్డి, రాజేష్ గౌడ్, నరేందర్, శ్రీకాంత్, వినోద్, పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలి

- బీఎస్పీ మండల అధ్యక్షుడు నరసింహులు



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండలంలో విధులు నిర్వహిస్తున్న 70 మంది గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు నలక నర్సింలు ఆరోపించారు. ఆదివారం మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలో 14 గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న 70 మంది కార్మికులకు నెలకు రూ 8 వేల చొప్పున డిసెంబర్ 2022 వరకు కార్మికులకు రావాల్సిన రూ.5.60 లక్షలను కార్మికులందరికీ ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ఆదేశాల మేరకు గ్రామాలలో కార్మికులు విధులు నిర్వహిస్తున్న మూడు నెలల 16 రోజులు గడిచినప్పటికీ కూడా మండల ప్రజా పరిషత్ అధికారులు రేపు, మాపూ అంటూ నాలుగు నెలలుగా సేవలు అందిస్తున్నప్పటికీ వేతనాలు అందించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అదే మాదిరి గా ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ 17 రోజులు గడిచినప్పటికీ కొన్ని గ్రామపంచా యతీల లో రెండు మూడు నెలల చొప్పున వేతనాలు అందకపోవడం బాధాకరమ న్నారింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన కోరారు.

గజ్వేల్ ప్రగతి వైపు దృష్టి పెట్టిన ప్రజాప్రతినిధులు

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంతో పాటు జిల్లా అభివృద్ధిపై ఇతర రాష్ట్రాల నాయకులు, అధికారులు దృష్టి పెట్టి పరిశీలిస్తున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాస్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధితోపాటు స్థానిక సమస్యలపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేశారన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి గత నెల రోజులుగా ప్రజాప్రతినిధులు, అధికారులు గజ్వేల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని పరిశీలిస్తున్నారన్నారు. కొండపోచమ్మ, మల్లన్న సాగర్ జలాశయాల ప్రాజెక్టుల నిర్మాణంతో రైతులు సాగునీరుకు ఇబ్బంది లేకుండా ఉన్నారన్నారు. అదేవిధంగా ఇంటింటికి మిషన్ భగీరథ తాగునీరు అందించడం గొప్ప విషయమని ఇతర రాష్ట్రాల ప్రజా ప్రతినిధులు కితాబిస్తున్నారని ఆయన తెలిపారు. గజ్వేల్ అభివృద్ధి మాదిరిగానే మహారాష్ట్ర, కర్ణాటక, రాష్ట్రాల్లో కూడా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్‌కు అక్కడి ప్రాంతంలో ఘన స్వాగతం లభిస్తుందన్నారు.



అంబులెన్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కో ఆర్డినేటర్



నవతెలంగాణ-చేర్యాల

గ్రీన్ హెల్త్ సర్వీస్ 108 ఎమర్జెన్సీ సిద్దిపేట జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సలీం ఆదేశాల మేరకు జిల్లా కోఆర్డినేటర్ కుమారస్వామి ఆదివారం చేర్యాల 108 అంబులెన్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్ పనితీరు, రికార్డుల పరిశీలన, వైద్య పరికరాల గూర్చి అడిగి తెలుసుకున్నారు.విధుల్లో ఉన్న ఈఎంటి అనిల్ ఫైలెట్ యాదయ్య ప్రజలకు అందజేస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. చేర్యాల 108 అంబులెన్స్ విధుల్లో ఉంటున్న ఈ ఎం టి అనిల్, సుల్తాన్ రాజు, ఫైలెట్ యాదయ్య, రామచంద్రం కు 108 ఆపద సమయాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఆపద సమయాల్లో 108 సేవలను వినియోగించుకోవాలని ప్రజలను కోరారు.

రేబర్తిలో బొడ్రాయి దుర్గమ్మ పండుగకు ముహూర్తం ఖరారు



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామంలో బొడ్రాయి దుర్గమ్మ పండుగ నిర్వహించేందుకు ముహూర్తాన్ని ఖరారు చేసుకున్నట్లు సర్పంచ్ నాంపల్లి సవిత చంద్రశేఖర్ ఆదివారం విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 10, 11, 12వ తేదీలలో బొడ్రాయి పండుగ దుర్గమ్మ పండుగ ఉత్సవాలను నిర్వహించేందుకు ముహూర్తం ఖరారు చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ డాకూర్ లక్ష్మి వార్డు సభ్యులు నాయకులు నల్ల బాల్రెడ్డి ఆలయ అర్చకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

28న రెడ్డి ఐక్యవేదిక ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-నిజాంపేట

రెడ్డి ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీన మెదక్‌లో వెంకటేశ్వర గార్డెన్‌లో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి ఒక్క రెడ్డి బంధువులు హాజరు కావాలని నిజాంపేట రెడ్డి సంఘం ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఎసీఎస్ చైర్మన్ బాబు రెడ్డి, పీఎసీఎస్ డైరెక్టర్ పప్పుల కృష్ణారెడ్డి, బసాపురం రాజిరెడ్డి, చల్ మెడ ఎంపీటీసీ బాల్రెడ్డి, పన్యాల వెంకటరెడ్డి, పెద్దబాడి నవీన్ రెడ్డి, అంజిరెడ్డి, సుధాకర్ రెడ్డి, రాంరెడ్డి, సిద్ధరాంరెడ్డి పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో ఇటీవల ఆర్థిక ఇబ్బందులు భరించలేక తుమ్మల రాజమణి ఆత్మహత్య చేసుకున్నారు. దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబానికి ఆదివారం అందే అనిల్ రెడ్డి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కౌకూరి యాదగిరి, మాజీ సర్పంచ్ రామస్వామిగౌడ్, నాయకులు సరుగారి భూపాల్ రెడ్డి, మండల బీజేవైఎం అధ్యక్షులు ముత్యాల చంటి, బొల్లం నరేష్, బీజేవైఎం జనరల్ సెక్రెటరీ అంజి, నరేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అయ్యప్ప దేవాలయ పాలకవర్గం ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ-గజ్వేల్

స్థానిక అయ్యప్ప దేవాలయం నూతన పాలకవర్గం ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. అయ్యప్ప దేవాలయ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్‌తో పాటు మిగతా సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, కౌన్సిల్ సభ్యులు ఉప్పల మెట్టయ్య, భాగ్య దుర్గాప్రసాద్, పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

మట్టి స్నానం ఆరోగ్యకరం



నవతెలంగాణ-సిద్దిపేట

మట్టి స్నానం ఆరోగ్యకరమని వ్యాసమహర్షి యోగా సొసైటీ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వ్యాసమహర్షి యోగ సొసైటీ ఆధ్వర్యంలో మట్టి స్నాన కార్యక్రమం చంద్రమౌళి గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంలోని అనేక రుగ్మతలను దూరం చేస్తుందని, చర్మవ్యాధులు, కీళ్ల నొప్పులు , అధిక బరువు, డయాబెటిస్, రక్తపోటు సమస్యలను తగ్గిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగ శిక్షకులు తోట సతీష్ , జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ వంగ నర్సిరెడ్డి, యోగా సభ్యులు సురేష్, రాజ్ కుమార్, సాయి, గంగాపురం శ్రీనివాస్, రాజ మల్లయ్య పాల్గొన్నారు.

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు



నవతెలంగాణ-తొగుట

దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి ఎఎంసి చైర్మన్ దోమల కొమురయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం వేంక్రటావుపేట నుంచి సూరంపల్లి రోడ్డుకు ఎంపీ రూ.4.6 కోట్లతో నిధులు మంజూరు చేశారన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో హర్షం వ్యక్తం చేశారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఓటమి పాలైనా అభివృద్ధి, సంక్షేమంను ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. బీజేపీ ఎమ్మెల్యే నయాపైసా మంజూరు చేయకున్నా తామే చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రోడ్ రిపేర్ పూర్తి కావడంతో బాధ తీరిందని సర్పంచ్ బిక్క నూరి రజిత శ్రీశైలం, ఉప సర్పంచ్ చంద్రయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు తగరం అశోక్‌లు హర్షం వ్యక్తం చేశారు.

ప్రైవేట్ ఇంటర్ యాజమాన్యాల చేతిలో సర్టిఫికెట్లు పెట్టి మోసపోవద్దు

ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఇంటర్మీడియట్ చేసేందుకు ప్రయివేటు ఇంటర్మీడియట్ యాజమాన్యాల చేతిలో తమ సర్టిఫికెట్లు పెట్టి మోసపోవద్దని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్షులు ఆముదాల రంజిత్‌రెడ్డి సూచించారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించారు. సమావేశంలో రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో చేర్యాల పట్టణంలో ఉన్న ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులను మోసం చేసి తీవ్ర ఇబ్బందికి గురిచేసే పరిస్థితి ఉందన్నారు. అడ్మిషన్ల పేర్లతో డబ్బు ఆశ చూపి విద్యార్థుల ఇంటి దగ్గరికి వెళ్లి ఇళ్లలోనే అడ్మిషన్ తీసుకొనే విధంగా వ్యవహరిస్తారని, అలాంటి విద్యా సంస్థలను నమ్మవద్దని కోరారు. ఇండ్లలోనే అడ్మిషన్లు తీసుకొనే కళాశాలలపై పోరాటాలు చేస్తూ సంబంధిత అధికారులకు ఫిర్యాదుతో పాటు అలాంటి కళాశాలల వద్ద ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో డివిజన్ నాయకులు గుండె అరుణ్, అరవింద్, రాజ్, పుర్మ రాకేష్‌రెడ్డి, గోనె సాయిరాం, యశ్వంత్, రవి పాల్గొన్నారు.

పాడే మోసిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

బీఆర్ఎస్ చేర్యాల పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ముస్త్యాల నాగేశ్వరరావు తండ్రి రామయ్య శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదివారం మృతదేహానికి పూలమాలవేసి సంతాపం తెలిపి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అంతిమయాత్రలో ఎమ్మెల్యే పాల్గొని పాడేమోశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ విప్ బొడకుంటి వెంకటేశ్వర్లు,ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్,పార్టీ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్మన్ అంకు గారి సరూప రాజీ- శ్రీధర్ రెడ్డి, నిమ్మ రాజీవ్ రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ లు మంగోలు చంటి,పచ్చిమడ్ల సతీష్, ఆడెపు నరేందర్,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి,కొమురవెల్లి దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ ఎం. కిష్టయ్య,యూత్ నాలుగు మండలాల అధ్యక్షుడు శివ గారి అంజయ్య,పార్టీ పట్టణ సహాయ కార్యదర్శి బుర గోని తిరుపతి గౌడ్, మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు పచ్చిమడ్ల మానస,పట్టణ యూత్ అధ్యక్షుడు యాట బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పత్తి విత్తనాలు పిరం రైతులకు భారం

- రైతులపై రూ.2.70 కోట్ల భారం
- ప్రస్తుతం సంచి పత్తి విత్తనాల ధర రూ.853
- గత సంవత్సరం ధర రూ.810





నవతెలంగాణ- గజ్వేల్

వచ్చే వర్షాకాలంలో రైతులకు కావాల్సిన విత్తనాలను అధికారులు సమకూర్చుతున్నారు. పత్తి విత్తనాలు పిరం కావడంతో రైతులకు భారంగా మారుతోంది. వర్షాకాలం సాగుకు రైతులు దుక్కులను సిద్ధం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే పత్తి విత్తనాల ధర పెరగడంతో రైతులకు భారంగా మారుతోంది. సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో రైతులు పత్తి పంట సాగుకు మొగ్గు చూపుతున్నారు. పత్తి విత్తనాల ధర మళ్లీ పెరిగింది. గత సంవత్సరం సంచి పత్తి విత్తనాల ధర రూ.810 ఉంటే.. ఈ సీజన్‌కు రూ.43 పెరిగి రూ.853లకు చేరింది. ఫలితంగా ఏటా పెరిగిపోతున్న సాగు ఖర్చులతో పత్తి సాగు రైతులకు భారమవుతోంది. పత్తి విత్తనాలు పిరం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. బీటీ పత్తి విత్తనాల ధర మూడేళ్లుగా పెరుగుతూ వస్తోంది. 2020-21లో రూ.730, 2021-2022లో రూ.767 ఉండగా 2022-23లోరూ. 810లకు పెంచారు. పత్తి విత్తనాల ధర పెరగడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర పెంచడం లేదని, విత్తనాలను మాత్రం అమాంతం పెంచుతున్నారని మండిపడుతున్నారు. వానాకాలం (ఖరీఫ్) సీజన్ రైతులకు విత్తనాల కొనుగోలు వ్యవహారం తలకు మించిన భారం కానుంది. సిద్దిపేట, మెదక్ జిల్లాల పరిధిలో దాదాపు 4.50 లక్షల మంది రైతులున్నారు. రెండు జిల్లాల్లో కలిపి వానాకాలం సీజన్లో సుమారు 7.71 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయనున్నారు. ఇందులో పత్తి దాదాపు 3.15 లక్షల ఎకరాల్లో సాగయ్యే అంచనాలున్నాయి. ఒక ఎకరానికి రెండు ప్యాకెట్ల విత్తనాలు వినియోగిస్తుంటారు. దీనిప్రకారం 6.30 లక్షల పత్తి విత్తనాల సంచులు అవసరమవుతాయని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు. గత ధరతో పోలిస్తే రూ 51.03 కోట్లు ఖర్చు అయిందా అని చెప్పాలి. ప్రస్తుతం ధర పెరగడంతో విత్తనాలకు రూ 53.74 కోట్లు ఖర్చు అవుతుంది. ఈ సంవత్సరం రూ.2,70,90,000 అదనంగా రైతులపై భారం పడుతుంది. రైతులు కష్టాలకోర్చి పండించిన పంటలకు గిట్టుబాటు ధర దొరక్క ఇటు వ్యవసాయాన్ని సాగించలేమంటున్నారు. ధరలు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం విత్తనాలపై రాయితీ ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు.

గిట్టుబాటు ధర పెంచాలి



పత్తి విత్తనాలు పెరగడంతో రైతులకు ఇబ్బంది కలుగుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి ధరలు తగ్గించాలి. గిట్టుబాటు ధర పెంచాలి. రైతులను అన్ని విధాల ఆదుకోవాలి. అన్ని కాలాల్లో రైతులకు నష్టం వస్తుంది. కేంద్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి.

- బాల్ నర్సయ్య, జాలిగామ

విత్తనాల ధర తగ్గించాలి



పత్తి విత్తనాలు ధర తగ్గించాలి. కేంద్ర ప్రభుత్వం రైతును ఆదుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం రైతు పెట్టుబడి, రైతు బీమా అందిస్తున్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం రైతులను పట్టించుకోవడం లేదు. గిట్టుబాటు ధర అందించాలి. కేంద్ర ప్రభుత్వం పత్తి విత్తనాలు ఉచితంగా అందించాలి.

- రైతు యాదయ్య, అనంతరావుపల్లి

మానవ సేవయే మాధవ సేవ

- కేదార్ నాథ్ అన్నదాన సేవా సమితి వారి ఆహార పదార్థాలు అందించే లారీని జెండా ఊపి మంత్రి ప్రారంభించిన మంత్రి



నవ తెలంగాణ - సిద్దిపేట

అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని, మానవ సేవయే మాధవ సేవని, శివ భక్తులకు సేవ చేస్తే ఆ పరమ శివునికి సేవ చేసినట్లేనని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. శరభేశ్వరాలయంలో ఆదివారం కేదార్ నాథ్ అన్నదాన సేవ సమితి ఆధ్వర్యంలో తెలుగు వారి భోజనం అందించే ఏకైక లంగర్ కేదార్ నాథ్ యాత్రికులకు సోన్ ప్రయాగ్ వద్ద ఉచితంగా మూడవ సారి తెలుగు వారి భోజనం అందించేందుకు పంపుతున్న ఆహార పదార్థాల లారీ పూజ కార్యక్రమంలో మంత్రి హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తం గడ్డ కట్టే మంచులో శివ భక్తులకు దక్షిణ భారతదేశంలో మొదటి లంగర్ సిద్దిపేట ఉండటం సంతోషకరమైన విషయమని తెలిపారు. అన్నింటా సిద్దిపేట ఆదర్శంగా నిలిచిందని, ఆరోగ్య సిద్దిపేటలో భాగంగా మితమైన ఆహారం తీసుకుంటే అమితమైన ఆరోగ్యం పొందవచ్చునని, మన ఆహారపు అలవాట్లు మార్చుకోవాలన్నారు. నిత్యం యోగ, ప్రాణాయామం చేయాలని కోరారు. మీరు యోగ చేస్తానంటే అవసరమైతే ప్రత్యేక శిక్షకులను ఏర్పాటు చేస్తానని అన్నారు. కేదార్ నాథ్ అన్నదాన సేవా సమితికి తనవంతు సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పట్టణ పారుపల్లి వీధిలోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ వార్షికోత్సవంలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కమిటీ సభ్యులు రాజనర్సు, చిన్న, సాయిరాం, చీకోటి మధుసూదన్, రత్నాకర్, శరభయ్య, నవీన్ కుమార్ ,రాములు, గంప శ్రీను పాల్గొన్నారు.

రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

- ఏడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహణ



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ లోని రంగనాయక స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం వైశాఖ మాసం శుద్ధ పాడ్యమి పంచమి వరకు నిర్వహించే రంగనాయక స్వామి ఆలయం ఏడు రోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ చైర్మన్ టి.బిక్షపతి, గ్రామ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ లుతెలిపారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 19 తేది నుంచి 25వ తేదీ వరకు రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఇందులో బాగంగా ఈ నెల 19న సాయంత్రం 6 గంటలకు ఆరాధన, వేద విన్నపం, స్వాములచే ఆళ్వార్ దివ్య ప్రబంధ సేవాకాలం ప్రారంభం, అనంతరం స్వామికి ఆరగింపు, తీర్థప్రసాద గోష్టి, 20న ఉదయం 6 గంటలకు స్వామి సుప్రభాతం సేవ, పాంచరాత్ర ఆరాధన- తిరుప్పావై సేవాకాలం- ప్రాబోధకి ఆరగింపు, ప్రబంధ సేవాకాలం, తీర్థప్రసాద గోష్టి, సాయంత్రం 6 గంటల నుంచి నమ్మాళ్వార్ పరమపద ఉత్సవం, భజన కార్యక్రమం, 21న సాయంత్రం 6 గంటలకు విష్ణుసహస్రనామ పారాయణం, బ్రహ్మోత్సవ ఆరంభం, విష్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచన-రక్షా బంధనం, రుత్విగ్వరణం, అంకురారోపణం - దేవతాహ్వానం - ఆరగింపు - తీర్థప్రసాద వితరణ. 22, ఉదయం 6 గంటల నుంచి సుప్రభాత సేవ, తిరుప్పావై, ప్రాబోధకి ఆరగింపు,గ్రామవీధుల్లో అశ్వ వాహన సేవ అనంతరం ఎదుర్కోలు. 23న ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ- ఆరాధన-తిరుప్పావై- ప్రాబోధకి ఆరగింపు, అశ్వవాహన సేవ, గోదా రంగనాథుల, దివ్య కళ్యాణ మహోత్సవము, అనంతరం అన్నదాన కార్యక్రమం, 24న ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ- ఆరాధన, స్వామి వారి దివ్య ,గరుడవాహనసేవ, బండ్లు తిరిగే కార్యక్రమం శకటోత్సవం, 25న తెల్లవారుజాము 4 గంటలకు సుప్రభాత సేవ రథప్రతిష్ఠ- హవనం- రథబలి కార్యక్రమాలతోపాటు , స్వామి వారి ఉత్సవ విగ్రహాలను దివ్య విమాన రథోత్సవంలో ప్రతిష్ఠించి గ్రామంలో పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తారు. ఉదయం 10 గంటలకు స్వామివారి శతఘటాభిషేకం చేస్తారు.

ముస్తాబు చేశాం



ప్రతి సంవత్సరం మా గ్రామంలో రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నాం. ఈ ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించేందుకు గుడిని విద్యుత్ దీపాలతో అలంకరించి అందంగా ముస్తాబు చేశాం. పురోహితుల ఆధ్వర్యంలో రంగనాయకుల స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశాం.

- గ్రామ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్

ఏర్పాట్లు పూర్తి



రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశాం. పరిసరాల ప్రాంతాల ప్రజలు హాజరై స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

- ఆలయ చైర్మన్ టి.బిక్షపతి

ప్రతి ఒక్కరికీ నాయకులు అందుబాటులో ఉండాలి



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఫారెస్టు కార్పొరేషన్ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఇంచార్జి వెంకటేషర్లు ,ఎమ్మెల్సీ యదవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలంతా ఐకమత్యంగా ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. కార్యకర్తలకు అంతర్గతంగా విభేదాలు ఉన్న వాటి అన్నిటిని మరిచిపోయి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ ఆపదలో కూడా ఆదుకోవాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం అని నానుడి ఉందని దాన్ని నిజం చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్నటువంటి పథకాలు దేశానికి ఆదర్శంగా ఉన్నాయని ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు ఇవాళ తెలంగాణకు వచ్చి పరిశీలిస్తూ బాగుంది అని కితాబిస్తున్నారు అన్నారు. పార్టీలో మహిళలకు కూడా ప్రాధాన్యతనిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు .జగదేవపూర్ మూడు జిల్లాల కూడలి అని, అయినప్పటికీ జగదేవపూర్ మెయిన్ రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రైన్ సమస్య గురించి పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించిన సమస్య పరిష్కారం అవడం లేదని అన్నారు. జగదేవపూర్ లో మైనార్టీ సోదరులకు షాదీ ఖానా మంజూరయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ రోజా రాధాకృష్ణశర్మ , రైతు కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్, ఎలక్షన్ రెడ్డి ,బాలేశం గౌడ్,సుధాకర్ రెడ్డి, రంగారెడ్డి, మాదాసు శ్రీనివాస్,రచర్ల నరేశ్, నాగిరెడ్డి, జంబుల శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, బుద్ధ నాగరాజు,మాసపక యాదగిరి, శేఖర్ గుప్తా, భిక్షపతి, బింగి మల్లేష్, శ్రీనివాస్, మహేష్, కర్ణాకర్,ఆయా గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



నవతెలంగాణ-తొగుట

ఎన్నికలు ఏవైనా బీఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయమని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని లింగాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన కళ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీకి కార్యకర్తలు కీలకమని వారు క్రియాశీలకంగా పనిచేయాలని కోరారు. తెలంగాణ రాకముందు వచ్చిన తర్వాత ఏర్పడిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. 65 ఏళ్ల కాంగ్రెస్ టీడీపీ పాలన లో తెలంగాణకు ఒరిగిందేమీ లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో విజయ ఢంకా మోగించడం ఖాయమన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారన్నారు. బూత్ కమిటీ అధ్యక్షులుగా జీడిపల్లి యాదగిరి, వేముల కిషన్, గ్రామ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడుగా జీడిపల్లి స్వామి, సోషల్ మీడియా అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా తగరం గణేష్, గంగోళ్ల మహేష్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి భానుచందర్, జీడిపల్లి రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకొని సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తగరం అశోక్, సర్పంచ్ బిక్కనూరి రజిత శ్రీశైలం, ఉప సర్పంచ్ చంద్రయ్య,మాజీ సర్పంచ్ కొత్తపల్లి సత్యం,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంతోష్ యాదవ్, నాయకులు గురుమూర్తి, రామస్వామి, కనకయ్య, నరేష్, ఎలెందర్, నరపతి, మల్లేశం, స్వామి, రమేష్, కుమార్, హన్మంతు, రాములు గౌడ్, బిక్కనూరి మల్లేశం, జీడిపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దుద్దెడలో గోదాము నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ-కొండపాక

మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో రూ.కోటి 6 లక్షలతో పీఏసీఎస్ గోడౌన్, డీసీసీబీ బ్యాంకును నిర్మిస్తున్నట్లు డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం దుద్దెడలో పీఏసీఎస్ గోడౌన్‌కు రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ ఆరెపల్లి మహాదేవ్ గౌడ్‌తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ రహదారి పక్కనే శిథిలావస్థలో ఉన్న పీఏసీఎస్ గోడౌన్ ఇటీవలే కూల్చివేసి ఆదే స్థలంలో నూతన గోడౌన్, బ్యాంక్, ఏటీఎం నిర్మించేందుకు నిధులు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. రానున్న మూడు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి ఉమ్మడి మెదక్ జిల్లాలో మంజూరైన 5 బ్యాంకుల్లో ఒక్కటి డిసిసిబి బ్యాంకును దుద్దెడలో ఏర్పాటు చేస్తామన్నారు. రైతుల సౌకర్యార్థం ఎరువులు, ఫర్టిలైజర్లు కూడా ఇక్కడినుండే పంపిణీ చేస్తామని తెలిపారు. బ్యాంకు నిర్మాణాన్ని పూర్తిగా సొసైటీ ఆధ్వర్యంలోనే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బిల్డింగ్ నిర్మాణానికి నాబార్డ్ నుండి రూ.65 లక్షలు, సొసైటీ నుండి రూ.35 లక్షల రూపాయలు వెచ్చిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ డిసిసిబి బ్యాంక్ ఏర్పాటుతో సమీప గ్రామాలైన నాచారం, అంకిరెడ్డిపల్లి, బందారం, దర్గా గ్రామాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ రవీందర్,పీఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, డైరెక్టర్లు మిద్దె శంబయ్య, శాలయ్య , దుద్దెడ ఉప సర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు, ఎంపీటీసీ బాలాజీ ,బి ఆర్ ఎస్ నాయకులు నూనె కుమార్ యాదవ్,దోమల ఎల్లం యాదవ్, గోనె శ్రీనివాస్, అనంతుల నరేందర్, పెద్దంకుల శ్రీనివాస్,కనక రాములు, మిద్దె శివకుమార్,పిల్లి నాగరాజు, ఆరుట్ల కనకయ్య మంచాల కనక రాములు చంద్రమౌళి హరికిషన్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ- గజ్వేల్

హంసమెడికల్ కళాశాల ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలోని కోర్టు ఆవరణలో ఉచిత హెూమియోపతి వైద్య శిబిరాన్ని గజ్వేల్ ప్రిన్సిపల్ కోర్ట్ జడ్జి సౌమ్య ప్రియాంక ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హంస హెూమియోపతి మెడికల్ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ ఉమేష్‌ల వైద్య శిబిరాన్ని ఆధ్వర్యంలో ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందే మనిషి తగు జాగ్రత్తలు తీసుకొని డాక్టర్ల సూచన మేరకు వివిధ అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హంస ఆస్పత్రి ఎండి ఉమేష్, సీఐ వీర ప్రసాద్, కౌన్సిలర్ బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాదులు, హంస హెూమియోపతి మెడికల్ కళాశాల అధ్యాపక బృందము, విద్యార్థులు, పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఆదర్శ పాఠశాల అర్హత పరీక్షలు

ప్రిన్సిపాల్ యజ్ఞశ్రీ తాలూకా



నవతెలంగాణ-దౌల్తాబాద్

తెలంగాణ ఆదర్శ మోడల్ పాఠశాల ప్రవేశపరీక్ష ఆదివారం పాఠశాలలో ప్రశాంతంగా ముగిసిందని పాఠశాల ప్రిన్సిపాల్ యజ్ఞశ్రీ తాలూకా తెలిపారు. ఆరవ తరగతిలో 100 సీట్లకుగాను 148 విద్యార్థిని, విద్యార్థులు పరీక్షకు హాజరు కావల్సి ఉండగా, 147 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. 11 మంది గైర్హాజరయ్యారన్నారు. 7వ తరగతికి 12 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 11 మంది హాజరు కాగా, ఒకరు గైర్హాజరయ్యారు. 8వ తరగతికి 20 మందికిగాను 18 మంది హాజరు రాగా, ఇద్దరు గైర్హారయ్యారు. 9 తరగతికి 8 మంది హాజరు కాగా,10 పదవ తరగతికి ఇద్దరు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని ఏనగుర్తి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కమటం బుచ్చయ్య, ఆస నరసవ్వ కుటుంబ సభ్యులను ఆదివారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ ఫిషర్ మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్, పాతూరి వెంకటస్వామి గౌడ్, సాగర్ గౌడ్, మల్లేశం, దుబ్బరాజు, బాలరాజు,గాజుల రమేష్, కోరంపల్లి యాదవ రెడ్డి, సురేందర్ రెడ్డి,నాగరాజు, నరేందర్ రెడ్డి, షేర్ పల్లి స్వామి, బాస మధు, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-నంగునూరు

ఇటీవలే కురిసిన అకాల వడగళ్ల వర్షంతో పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని వైఎస్సార్ టీపీ మండల కన్వీనర్ ఎం.డీ.ఇమ్రాన్ డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నంగునూరు, సిద్దన్నపేట, అక్కెనపల్లి గ్రామాల్లో అకాల వడగండ్ల వర్షం పడటంతో వరి పంట, మామిడి తోటలు తీవ్ర నష్టం జరిగిందన్నారు. కోతకు వచ్చే దశలో వడగండ్ల వర్షం కురువడం బాధకరమన్నారు. వ్యవసాయ అధికారులు రైతుల పొలాల వద్దకు వచ్చి పంట నష్ట వివరాలను సేకరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

మతోన్మాద బీజేపీ తరిమికొడదాం

నవతెలంగాణ-చేర్యాల

మతోన్మాద, కార్పొరేట్ బీజేపీని తరిమికొట్టి దేశాన్ని రక్షించుకుందామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. మండల పరిధిలోని వేచరేణి గ్రామంలో ఆదివారం సీపీఐ, ఏఐటీయూసీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 18న చేర్యాలలో జరిగే ప్రజా చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు.కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యావసర వస్తువులు ధరలు అనేక సార్లు విపరీతంగా పెంచి పేద మధ్యతరగతి ప్రజల నడ్డీ విరుస్తుందని మండిపడ్డారు. బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ హటావో దేశ్ కో బచావో పేరుతో పల్లె పల్లెకు ప్రజల వద్దకు సీపీఐ బస్సు యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈనెల 18న చేర్యాల మండల కేంద్రానికి బస్సు యాత్ర చేరుకుంటుందన్నారు. చేర్యాల పట్టణంలోని గాంధీ సెంటర్ వద్ద జరిగే యాత్ర సభకు ప్రజలు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో



పార్టీ మండల నాయకులు ఉడుగుల శ్రీనివాస్, పొన్నబోయిన మమత, బండారి కనకయ్య, కర్రె ఆంజనేయులు, బియ్య బాలరాజు, బింగి దుర్గయ్య, పొలబోయిన యాదగిరి, ఎగుర్ల ఎల్లయ్య, కుమ్మరి రాజయ్య, పొలబోయిన చందు, కర్రె లింగం, ఎగుర్ల సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

మెతుకు ఫౌండేషన్‌పై దుష్ప్రచారం చేయొద్దు

మెతుకు ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



సమస్య ఉంటే ఓపికతో పరిష్కరించుకోవాలని, గొడవలు, ఆత్మహత్యలకు పాల్పడవద్దని మెతుకు ఫౌండేషన్ వ్యవస్థాపకులు మెతుకు రవీందర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో సన్ పరివర్త సంస్థలో కేవలం నేను ఒక్కడినే ఉద్యోగిగా పని చేశానన్నారు. అవగాహన లేనివారు కంపెనీకి నన్ను సీఈవోగా భావిస్తూ తనపై దుప్రచారం చేయడం సరికాదన్నారు. ఇందుకు సంబంధించిన బాధ్యులను కోర్టులో హాజరు పరిచారని, వారిపై విచారణ జరుగుతుందని పేర్కొన్నారు. అందులో నేను కూడా ఒక బాధితుడిగా ఉన్నానని గుర్తు చేశారు. ఇటీవల జనగామ మాణిక్యం ఆయన భార్య ఉమారాణి ఆత్మహత్యకు ప్రయత్నించిన విషయమై చాలా బాధాకరమన్నారు. సమన్వయం పాటించి ఓపికతో ఉంటే సమస్య పరిష్కారమవుతుందన్నారు ఇందుకు సంబంధించిన చర్యలు పోలీస్ కోర్టు విచారణలో ఉందని గుర్తుకు చేశారు. నిజానిజాలు తెలవక కొన్ని పత్రికలలో ప్రచురించిన వార్తలకు ఇది వివరణ ఇవ్వడం జరుగుతుందన్నారు. సమస్య కోర్టులో ఉన్నందున, తీర్పు కోసం ఓపికతో నమ్మకముతో వేచి ఉండాలని పేర్కొన్నారు. న్యాయస్థానాలు తీర్పును అందించే వరకూ ఎవరూ ఆశలు కోల్పోవద్దని, ఈ రకమైన ఆమోదయోగ్యం కాని నిర్ణయాలను తీసుకోవద్దని ఆయన సూచించారు. కొంతమంది వ్యక్తులు తనపై రుజువు కాని ఆరోపణలను చేస్తూ నిందిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. కోర్టులో ఉన్న కేసుల గురించి తగినంత అవగాహన లేకుండా నాపై సోషల్ మీడియా, వాట్సప్ గ్రూపులలో పత్రికా సమావేశాల ద్వారా నిందారోపణలు చేస్తున్నారన్నారు.అంతేకాకుండా కోర్టులో ఉన్న కేసుల విషయమై సొసైటీ సభ్యులలో గందరగోళం సృష్టించడం వలన, కొందరు సభ్యులు ఇతర సభ్యులపై మానసిక,భౌతిక దాడులు చేయడానికి కారకులవుతున్నారని తెలిపారు. దాడులకు గురైన వ్యక్తులలో కొందరు ఆత్మహత్య ప్రయత్నం చేయడానికి కారకులవుతున్నరని పేర్కొన్నారు. ఈ కేసులకు ఆత్మహత్యా ప్రయత్న ఘటనలతో తనకు, తన కుటుంబ సభ్యులకు ఎటువంటి సంబంధం లేదనిపునరుద్ఘాటించారు. దుప్రచారం చేస్తున్న వ్యక్తులపై తాను చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

అగ్నిగుండాలు దాటిన భక్తులు



నవ తెలంగాణ- గజ్వేల్

సీతారామ ఉమామహేశ్వర దేవాలయంలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం అగ్నిగుండాలు ఏర్పాటు చేసి భక్తి శ్రద్ధలతో వాటిపై నుండి దాటారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీధర్ రావు, బాల్ కుమార్, శ్రీధర్, తదితరులు ఉన్నారు.

ఘనంగా వేంకటేశ్వర దేవాలయ వార్షికోత్సవం



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం సప్తాదశ (17)వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా కొనసాగాయి. 4వ రోజు చతుస్నా అర్చన, ద్వార తోరణ,నిత్య పూర్ణాహుతి, హయగ్రీవ యిస్టి యాగం నిర్వహించి భక్తులకు అన్నదానం నిర్వహించారు. వేద పండితులు పురోహితుల మంత్రాలు, భక్తుల భజనలు కీర్తనలు అలరించాయి, ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం అధ్యక్షులు బుక్క రమేష్, ఆలయ పూజారి శేషం శ్రీనివాస చారి, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు పుస్తకావిష్కరణ సభ

నవ తెలంగాణ - సిద్దిపేట

ప్రముఖకవి, రచయిత కొండిమల్లారెడ్డి కవితా సంపుటి 'ఇప్పుడొక ఊరుకావాలి' ఆవిష్కరణ సభ సోమవారం సాయంత్రం 5 గంటలకు శివానుభవ మండపంలో ఉంటుందని వెన్నెల సాహితీ సంఘమం అధ్యక్షులు వంగరనరసింహారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈసభకు ముఖ్య అతిథులుగా శాసన మండలి సభ్యులు కూర రఘోత్తంరెడ్డి, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు గాజోజు నాగభూషణం హాజరవుతున్నారని తెలిపారు. కవులు, రచయితలు, సాహిత్యాభిలాషులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో సంగం ప్రధాన కార్యదర్శి పర్కపెల్లియాదగిరి తదితరులు పాల్గొన్నారు.

9వ వార్డులో ఘనంగా ఇఫ్తార్ విందు

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో 19వ వార్డులో కౌన్సిలర్ గుంటుక శిరీష రాజు ఆధ్వరంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఆదివారం సాయంత్రం స్థానిక పాత ఐసిడిఎస్ గోదాం వద్ద ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ముస్లింలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. స్వీట్లు, ఫుడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శిరీష రాజు మాట్లాడుతూ ముస్లిం సోదరులు ప్రతి ఏటా నిర్వహించుకుంటున్న రంజాన్ పండుగ ఘనంగా నిర్వహించుకోవాలని ఆమె కోరారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్ రావు లా కృషితో ముస్లిం మైనార్టీలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆమె చెప్పారు.

ముస్లింలకు రంజాన్ మాసం పవిత్రమైంది

నవతెలంగాణ-చేర్యాల

ముస్లింలకు పరమ పవిత్రమైనది రంజాన్ మాసం అని పీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలు సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని షాదీఖానాలో ఆయన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. మత సామరస్యానికి పత్రిక రంజాన్ పండుగని హిందువులు, ముస్లింలు భాయ్ భాయ్ అనుకుంటూ ప్రేమ ఆప్యాయతలతో నిర్వహించుకునే గొప్ప పండుగ రంజాన్ అని అన్నారు. ఇక్కడి ప్రాంత ముస్లిం ప్రజల సమస్యల పరిష్కారం పట్ల, వారు నిర్వహించుకునే పండుగల పట్ల తాను చిత్తశుద్ధితో ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు,ఉడుముల భాస్కర్ రెడ్డి,బడేమియా,అబ్దుల్ కరీం,ఎండీ. రఫత్, అసద్,ఎం.ఏ. రహీం,మహమ్మద్ ఖాజా,కాటం మల్లేషం, బొడిగే నర్సింహులు గౌడ్,డీసీసీ కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి,అడ్వకేట్ ఆలేటి సిద్దిరాములు, సందుల సురేష్,మహేష్,కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, లింగంపల్లి కనకరాజు, వేలాద్రి అంజిరెడ్డి,వెల్గుల దుర్గయ్య,కామిడి జీవన్ రెడ్డి,రాగుల శ్రీనివాస్ రెడ్డి,కాశెట్టి ఉపేందర్, ఆదిల్, నయీమ్, జహీరోద్దీన్,బొట్ల నర్సింగరావు, జనగామ మైనార్టీ నాయకులు అర్షద్ ఉర్ రహమాన్,బుట్టి యాదగిరి, తుమ్మ శ్రీనివాస్ ,తాటిపాముల పర్శరాములు గౌడ్, తుమ్మ కుమార్, తలారి రాంబాబు,ప్రజ్ఞపురం శ్రీధర్, చేర్యాల మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక కార్యక్రమాలు అభినందనీయం



నవ తెలంగాణ - సిద్దిపేట

జన విజ్ఞాన వేదిక కార్యక్రమాలు అభినందనీయమని జిల్లా విద్యాధికారి శ్రీనివాస రెడ్డి అన్నారు. జన విజ్ఞాన ఆధ్వర్యంలో తీసుకువచ్చిన శీతల పానీయాలను మానండి సహజపానీయాలనే సేవించండి అనే కరపత్రాన్ని ఆదివారం డీఈవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది చాలా మంచి కార్యక్రమ మన్నారు. ఈ కార్యక్రమం వల్ల ప్రజలు కొంతవరకైనా చైతన్యం అయినట్లయితే బాగుంటుందన్నారు. జెవివి జిల్లా అధ్యక్షులు ములుగు బాలరాజు మాట్లాడుతూ సహ జ పానీయాలను తాగడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, మనం ఆరోగ్యంగా ఉంటామని, సహజ సిద్ధంగా ప్రకృతిలో లభించే వి, మన ఇంట్లో మజ్జిగ నిమ్మ రసం, అంబలి, పానకం తయారు చేసుకుని త్రాగాల న్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ సత్యం మాట్లాడు తూ కూల్ డ్రింక్స్ తాగడం వల్ల చాలా నష్టాలు ఉన్నాయ ని, వీటిలో పోషక విలువలు ఉండవని, తాగడం వల్ల లాభం లేదని, అదనపు క్యాలరీలు ఉండడం వల్ల స్థూలకాయానికి దారి తీస్తుందని అన్నారు. దీర్ఘకాలికంగా తాగితే మధుమేహం వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సాదత్ అలీ, జిల్లా డిసిఇబి సెక్రెటరీ భగవంతయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పైలేరియా క్లీనిక్ ప్రారంభోత్సవం

నవ తెలంగాణ -గజ్వేల్ : ప్రభుత్వ ఆసుపత్రి గజ్వేల్‌లో ప్రతి శనివారం సాయంత్రం 7 నుంచి రాత్రి 10 గంటల వరకు పైలేరియా వ్యాధిగ్రస్తులకు ఉచిత పరీక్షలు నిర్వహించినట్లు యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు. ఉచిత మందులు, వ్యాధిగ్రస్తులకు పింఛన్ సౌకర్యం కల్పిస్తామని, గజ్వేల్ పరిసర ప్రాంత బోదకాలు వ్యాధిగ్రస్తులందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. కార్యక్రమంలో డి.వాసుదేవ్, డి.నాగరాజు, కే.జితేందర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.